4th ANNIVERSARY CELEBRATIONS

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 15 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 42/ పేజీలు : 8 / వెల : రూ.5/-




రాజధాని అమరావతికి 300 బస్సులు



## ఈ ఏడాది ఎండలు...
## భయంకరమే.. బాబోయ్..!

**తీవ్ర వడగాలులు.. జర జాగ్రత్త**

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. పగటపూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల టెంపరేటర్ దాటాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. కేరళపై అతినీల లోహిత కిరణాల పంజా విసురుతున్నాయి. కేరళలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది.

భాస్కరుడు బెంబేలెత్తిస్తున్నాడు ! బయటకొచ్చారా మాడు పగిలిపోద్ది అంటూ డేంజర్ బెల్స్ మోగిస్తున్నాడు. కాదుకూడదని బయట అడుగుపెడితే సుర్రు సుమ్మైపోద్దంటూ ఉదయం తొమ్మిది గంటల నుంచే చుక్కులు చూపిస్తున్నాడు. సాయంత్రమైనా భూమి సెగలు పొగలు కక్కుతూనే ఉంది. మే నెల వచ్చిందా? అని చూస్తే, క్యాలెండర్ మార్చి కూడా దాటలేదు. ఫిబ్రవరి నుంచి మొదటి నుంచే ఉష్ణోగ్రతలు భారీగా నమోదవు తున్నాయి. ఇక ఈ నెల మొదటి వారం నుంచే వేడి పెరుగుతోంది. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతు న్నారు. ఇప్పుడే ఈ రేంజ్ లో ఎండలు ముదిరితే.. ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందో ళన చెందుతున్నారు. తెలుగు రాష్ట్రా లు నిప్పుల గుండంగా మారిపోయా యి. తెలంగాణలో మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు ..2వ పేజీలో

# నిలిచి గెలిచాం..!

**దాష్టీక ప్రభుత్వాన్ని సాగనంపాం**

- రిజిస్టర్డ్ పార్టీ నుంచి రికగ్నైజ్డ్ పార్టీగా మారాం
- 100 మంది యువనాయకుల్ని దేశానికి అందిస్తాం
- భారత్‌కు బహుభాషలే మేలు
- వైరుధ్యమొస్తే విడిపోవడం కాదు.. కలిసి పరిష్కరించుకోవాలి
- జనసేన 12వ ఆవిర్భావ సభలో పవన్‌కల్యాణ్

2లో

రాజకీయాల్లో ఉండాలంటే పదవి పిచ్చి, అధికార దాహం ఉండాలి. లేదా సైద్ధాంతిక బలం ఉండాలి. పదవి, అధికారం ముఖ్యమే. కానీ దానికోసం గూండాలను వాడుకోవడం, హత్యలు చేయడం, కులాల్ని రెచ్చగొట్టడం, విద్వేషాలను రగిలించడం, కోడికత్తులు వాడుకోవడం లాంటివి నేను ఎంచుకోలేదు. సైద్ధాంతిక బలాన్నే ఎంచుకున్నా... పవన్ కల్యాణ్





'ఓడినా అడుగు ముందుకే వేశాం. మనం నిలబడి, మన పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల చరిత్ర ఉన్న తెదేపానూ నిలబెట్టాం' అని జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. '2019లో మనం ఓడినప్పుడు మీసాలు మెలేశారు. జబ్బలు చరిచారు. తొడలు కొట్టారు. అవమానించారు. ప్రజల్ని నిరంతరం హింసిం చారు. ఇదేం న్యాయం అని అడిగితే జనసేన నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టారు. నిర్బంధంలోకి తోసేశారు. 4 దశాబ్దాల అనుభవం ఉన్న నాయకుడిని అక్రమ కేసుల్లో ఇరికించారు. వారి కార్యకర్తలు, నాయకుల్ని రోడ్డు మీదకు రావడానికి భయపడేలా చేశారు. నన్ను తిట్టని తిట్టు లేదు. చేయని అవమానం లేదు. కుట్రలు, కుతంత్రాలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని సవాల్ చేసి చరిచిన తొడల్ని బద్దలు కొట్టాం. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంటులో అడుగుపెట్టాం.



## జయహో 'జయకేతనం'

- పిఠాపురంలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం
- అశేషంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు
- దక్షిణాదికి దర్పణంగా కళా ప్రదర్శనలు, ప్రసంగాలు
- సభలో పవన్ అభివాదం

**రాజమహేంద్రవరం, కాకినాడ :** ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి అశేషంగా తరలివచ్చిన అభిమానుల సందోహం మధ్య జనసేన 'జయకేతనం' సభ విజయవంతమైంది. సభావేదిక చిత్రాడ గ్రామం జనసంద్రమైంది. మండుటెండను లెక్కచేయకుండా వీరమహిళలు, జనసైనికులు మధ్యాహ్నానికే సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సాయంత్రం 5.15 గంటలకు జ్యోతి వెలిగించి, సభా కార్యకలాపాలకు శ్రీకారం చుట్టారు. కూచిపూడి నృత్యం, వేణుగానంతో ప్రారంభించారు. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ స్వాగతం పలికారు. 7.30కు అధినేత పవన్ కల్యాణ్ వేదికపైకి వచ్చారు. తర్వాత 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, మంత్రులు మాట్లాడారు. అంతకుముందు ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన నాగబాబు, పార్టీ నేత బాలినేని శ్రీనివాస్ ..2వ పేజీలో



## జగన్ నా ఆస్తులు
## కాజేశారు..!!

**ఆయన చేసిన అన్యాయాలన్నీ త్వరలో చెబుతా**

**గత ప్రభుత్వంలో రూ.కోట్లు సంపాదించిన వారిని లోపలేయాలి... మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి**

'పిఠాపురం అమ్మవారి సాక్షిగా అన్నీ నిజాలే చెబుతా. జగన్ నా ఆస్తులనూ కాజేశారు. నాకు జరిగిన అన్యాయం ఒక్కరోజు చెబితే సరిపోదు.


**రాజమహేంద్రవరం:** 'పిఠాపురం అమ్మవారి సాక్షిగా అన్నీ నిజాలే చెబుతా. జగన్ నా ఆస్తులనూ కాజేశారు. నాకు జరిగిన అన్యాయం ఒక్కరోజు చెబితే సరిపోదు. జగన్ చేసిన అన్యాయాలన్నీ త్వరలోనే చెబుతా' అని మాజీ మంత్రి, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. 'మా నాన్న ఇచ్చిన ఆస్తిలో సగంపైనే అమ్ముకున్నాను.. లెక్క చేయలేదు. సవాల్ చేస్తున్నా. అప్పటి ఎమ్మెల్యేలందరిపైనా విచారణ వేయండి. నామీదా వెయ్యండి. ఎవరు తప్పు చేశారో, రూ.కోట్లు సంపాదించారో తెలుతుంది. ఈ ఉక్రోషం, బాధ నాకు, నా కుటుంబానికి తెలుసు. నాకు రాజశేఖరరెడ్డి, ఎన్టీఆర్ అంటే ఇష్టం. రాజకీయ భిక్ష పెట్టిన రాజశేఖరరెడ్డికి విధేయతతో మంత్రి పదవి నాలుగేళ్ల కాలం ఉండగానే వదిలేసి జగన్ వెంట నడిచా. ..2వ పేజీలో

# నామినేటెడ్ పదవుల్లో...
# ఆశావహులకు అవకాశం

తొలి విడతలో పదవులు రాలేదని ఎవరూ ఏమీ అనుకోవద్దని.. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలిన వారికీ ఆ పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

**60 వేల అభ్యర్థనలు వచ్చాయి.. నిశితంగా పరిశీలిస్తున్నాం**

- ముున్ముందు ఖాళీ అయ్యే స్థానాల్లో భర్తీ చేస్తాం
- త్వరలో 21 ప్రధాన ఆలయాలకు ఛైర్మన్ల నియామకం
- ఏ స్థాయిలోనూ వైకాపా నేతలతో సంబంధాలు వద్దు
- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ



**అమరావతి:** తొలి విడతలో పదవులు రాలేదని ఎవరూ ఏమీ అనుకోవద్దని.. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలిన వారికీ ఆ పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏ స్థాయిలోనూ వైకాపా నేతలతో సంబంధాలు పెట్టుకోవద్దని సూచించారు. వైకాపాకు ఓటు వేసిన వారికి సంక్షేమ పథకాలు ఇవ్వొద్దని తాను చెప్పినట్టు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని, పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. సంక్షేమ పథకాలు వేరు... రాజకీయపరమైన సంబంధాలు వేరని, ఎట్టిపరిస్థితుల్లోనూ వైకాపా వారిని దరిచేరనివ్వవద్దని హెచ్చరించారు. మంత్రులు, తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలతో శుక్రవారం ఆయన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 'ఇప్పటికే పదవులు తీసుకున్న వారి పనితీరును పర్యవేక్షిస్తున్నాం. ఎన్నికల్లో వారు ప్రభావం చూపించాలి. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్లను నియమిస్తాం. నామినేటెడ్ పదవుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి. వీటిని నిశితంగా పరిశీలిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజామోదయోగ్యమైన పరిపాలన అందించాలి' అని చంద్రబాబు సూచించారు.

**పేర్లు సిఫార్సు చేయకుండా ఆలస్యం చేస్తున్నారు..** నామినేటెడ్ పదవుల భర్తీకి పేర్లు సిఫార్సు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని చంద్రబాబు ఒకింత అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను వీలైనంత త్వరగా అందించాలని సూచించారు. 'ఇన్‌ఛార్జి మంత్రులు తప్పనిసరిగా ఆయా జిల్లాల్లో పర్యటించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో జిల్లా సమన్వయకర్తలు, ఎమ్మెల్యే, ఎంపీలకు సమాచారం ఇవ్వాలి. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించాలి. జిల్లాల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవడంతో పాటు పార్టీ జిల్లా కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలి. ఎక్కడా గ్రూపు రాజకీయాలకు తావు ఇవ్వకూడదు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**ఆయా వేదికల్లో సమస్యల్ని లేవనెత్తండి..** ఎమ్మెల్యేలు అసెంబ్లీలో, ఎంపీలు లోక్‌సభలో వారివారి నియోజకవర్గాల్లో ఉన్న సమస్యల్ని లేవనెత్తి, పరిష్కారంపై దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు. 'సౌర విద్యుత్తును ప్రోత్సహించడం మన విధానం. ప్రతి నియోజకవర్గంలో 10 వేల ఇళ్లపై రూఫ్‌టాప్ సౌర ఫలకాల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. రెండు కిలోవాట్‌ల సామర్థ్యం ఉన్న సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకొనే బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.20 వేల రాయితీని అదనంగా అందిస్తాం. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపితే రూ.80 వేలు వస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు వివరించారు.

సూర్య
అవినీతిపై సూర్య అస్త్రం వెలుగు
జాతీయ తెలుగు దినపత్రిక



# నిలిచి గెలిచాం

**(మొదటిపేజి తరువాయి)** దాష్టీక ప్రభుత్వాన్ని ఓడించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాం. 11 ఏళ్లలో రిజిస్టర్డ్ పార్టీ నుంచి రికగ్నైజ్డ్ (గుర్తింపు పొందిన) పార్టీగా మార్చాం' అని పవన్ పేర్కొన్నారు.

**సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు...** పిఠాపురంలో శుక్రవారం నిర్వహించిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో అశేషంగా తరలివచ్చిన జనసైనికులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పదకొండేళ్ల జనసేన ప్రస్థానాన్ని, ఎన్ని కష్టాలు ఎదుర్కొని, పార్టీని ఎలా నిలబెట్టిందీ వివరించారు. 'ఇది తొలి అడుగే. ఇంకా చేయాల్సింది ఎంతో ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వంద మంది సత్తా కలిగిన యువ నాయకుల్ని దేశానికి అందించడమే నా లక్ష్యం' అని చెప్పారు. ఆంగ్ల మీడియాలో పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు మారిపోయాయంటూ వచ్చిన వార్తల్ని ప్రస్తావిస్తూ లోతైన ప్రసంగం చేశారు. దేశం కోసం పవన్ కల్యాణ్ చనిపోవాలనుకుంటున్నాడని అన్నారు.

**అవగాహన లేకుండా పార్టీ పెట్టేస్తానా?...** 'సామాజిక, చారిత్రక, రాజకీయ అంశాలపై అవగాహన లేకుండా పార్టీ పెట్టేస్తామా? ఆకాశంలోకి చూస్తూ తెల్లగడ్డం వేసుకుని సామాన్యుడికి అర్థంకాని భాషలో మాట్లాడాలా? పార్టీ పెట్టాలంటే నాన్న ముఖ్యమంత్రి అయ్యుండాలా? బాబాయ్‌ను చంపించి ఉండాలా? దశాబ్దంపాటు ఒంటరిగా పార్టీని మోయాలంటే ఎన్ని తిట్లు, ఎన్ని అవమానాలు భరించాలి? ఎంత జ్వలించాలి? ఎన్ని పోగొట్టుకోవాలి' అని జనసేనాని ప్రశ్నించారు. 'ఆంగ్ల పత్రికలో పవన్ కల్యాణ్ ఛేంజ్‌డ్ లెఫ్ట్, రైట్, సెంట్రల్ అంటూ ఆర్టికల్ రాశారు. ఎంజే అక్బర్ మతతత్వ భారతీయ జనతా పార్టీ అంటూ పుస్తకాలు రాసి తర్వాత భాజపా ఎంపీ అయిన విషయం వారికి గుర్తు రాదా? సనాతన ధర్మం నేను ఇప్పుడు కొత్తగా ఆచరించడం లేదు. నా రక్తంలోనే ఉంది. వైద్య వృత్తి వదిలి విప్లవకారుడు అయ్యాడనే తత్వం చూసి చేగువేరాను ఇష్టపడ్డా. అతను కమ్యూనిస్టు అవడం వల్ల కాదు. నా ప్రతిచర్యకు లోతైన ఆలోచన, నేపథ్యం, స్ఫూర్తి ఉంటాయి. భిన్న వ్యక్తుల నుంచి భిన్న అంశాలతో ప్రభావితమై పార్టీ సిద్ధాంతాలు రూపొందించుకున్నా' అని పవన్ పేర్కొన్నారు.

**బహు భాషలే భారతదేశానికి మేలు...** త్రిభాషా వాదన సరికాదు.. భారతదేశానికి బహుభాషలే కావాలని జనసేనాని స్పష్టం చేశారు. 'తమిళనాడులో సంస్కృతాన్ని తిడుతున్నారు. దక్షిణాదిపై హిందీని రుద్దుతున్నారంటూ మాట్లాడుతున్నారు. అలాంటప్పుడు తమిళ సినిమాల్ని హిందీలో డబ్బింగ్ చేయొద్దు. మీకు డబ్బులేమో ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల నుంచి కావాలా? హిందీ మాత్రం వద్దా? ఇదేం న్యాయం? ఏ రాష్ట్రంలోని ముస్లింలైనా అరబిక్‌లోనే ప్రార్థిస్తారు. కానీ ఎన్నడూ ఆ భాష తమకొద్దన్న మాటే అనరు. హిందువులు మాత్రం దేవాలయాల్లో సంస్కృత మంత్రాలు చదవొద్దంటారు. అందుకే ముస్లింలను చూసి హిందువులు నేర్చుకోవాలి. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య తగ్గిపోతుందంటూ ప్రకటనలు చేస్తున్నవారు.. నిజంగా అవి తగ్గుతాయో లేదో చర్చకు పెట్టాలి. అంతే తప్ప రూపాయి సింబల్ మార్చేసి తమిళ భాషలో పెట్టుకోవటం ఏంటి? వివేకం, ఆలోచన ఉండొద్దా?' అంటూ పవన్ కల్యాణ్ నిలదీశారు. 'ఉత్తర, దక్షిణ భారతదేశమంటూ చర్చలు పెడుతూ.. ఉత్తరాది వాళ్లు తెల్లగా ఉంటారు. మేం దక్షిణాది వాళ్లం నల్లగా ఉంటామనే మాటలతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూడొద్దు. రాజకీయ వైరుధ్యాలు సహజం. ఆ నెపంతో దేశాన్ని ముక్కలు చేయొద్దు. దక్షిణాదికి చెందిన సెంగోల్.. ఉత్తరాదిన ఉన్న పార్లమెంట్‌లో ఉంది. దీని అర్థం వైరుధ్యమొస్తే విడిపోవాలని కాదు. కలిసి పరిష్కారం వెతుక్కోవాలని. విధ్వంసం చాలా తేలిక. నిర్మించటమే కష్టం. 14 ఏళ్ల వయసులో తమిళనాడులో పెరిగినప్పుడు నేనూ వివక్ష అనుభవించా. తెలుగును రివర్స్‌లో గుల్టీ అంటూ అభ్యంతరకరంగా పిలిచేవారు. ద్రవిడ ఉద్యమ రూపకర్త పెరియార్.. రాయలసీమలోని బలిజ నాయుడు. భాషది ఏముంది? దాన్ని అడ్డం పెట్టుకుని విధ్వంసం చేయాలనే ఆలోచన సరికాదు' అని హితవు పలికారు.

**తప్పు చేసినవాళ్లను శిక్షించాల్సిందే..** 'తిరుపతి కల్తీ లడ్డూపై నేను ఆందోళన చెందా. ముస్లింలను నిందించలేదు. క్రైస్తవులను నిందించలేదు. దోషులను పట్టుకోమన్నా. చివరకు నిందితులుగా తేలింది హిందువులే కదా. సెక్యులరిజాన్ని నిజమైన స్ఫూర్తితో చూడాలి తప్ప ఓటు బ్యాంకు రాజకీయాలతో కాదు. గోద్రా మారణహోమం జరిగినప్పుడు ఖండించాలి. అందులో రెండో ఆలోచనే లేదు. అది హిందూ, ముస్లిం..ఎవరైనా మొదటితప్పు చేసిన వారిని శిక్షిస్తే పర్యవసానాలు ఇలా ఉండవు' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**జనసేన కార్యకర్తలతో జనసంద్రంగా మారిన కాకినాడ-పిఠాపురం 216వ జాతీయ రహదారి**

**దేశమేమైనా కేకు ముక్కా!**

ఆంధ్రప్రదేశ్‌ను విభజిస్తే దేశం నుంచి విడిపోతామని.. తెలంగాణ ఇవ్వకపోతే దేశంలో ఉండబోమని ప్రకటనలు చేసిన నాయకుల్ని అప్పట్లో చూశాం. ప్రతి ఒక్కరికీ కోపం వచ్చినప్పుడల్లా కోసుకోవడానికి భారతదేశం ఏమైనా కేకు ముక్కా? దేశ సమగ్రతను విధ్వంసం చేయటానికి ఒక్కరుంటే.. దాన్ని కాపాడటానికి నాలాంటివాళ్లు 10 కోట్ల మంది రోడ్లపైకొస్తారు. దేశం కోసం చనిపోవటానికీ నేను సిద్ధమే. జనసేన అనే శిశువు.. తనను తాను కాపాడుకోగలిగే వరకూ మనం ఈ బిడ్డను కాపాడితే అది పెద్దదై సమాజాన్ని కాపాడుతుంది. దేశాన్ని రక్షిస్తుంది. అందుకే ఈ బిడ్డను.. కంటికి రెప్పలా కాపాడుకుందామని శపథం చేద్దాం' అని పిలుపునిచ్చారు. క్లైమోర్‌మైన్ పేల్చినా లేచి చంద్రబాబు ధైర్యంగా మర్నాడు విధులకు హాజరయ్యారని గుర్తు చేసుకున్నారు. ఆయనతోపాటు లోకేశ్, గద్దర్, తన వెన్నంటి నిలిచిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు, నాదెండ్ల మనోహర్, హరిప్రసాద్ తదితరులకు పవన్ కల్యాణ్ సభావేదికపై నుంచి ధన్యవాదాలు తెలిపారు.

**సభ వద్ద బాణసంచా వెలుగులు... చంటి సినిమాలో మీనాలా పెంచారు నన్ను..** 'నేను సగటు మధ్య తరగతి మనిషిని. కోట్లు సంపాదించాలని.. పేరు రావాలని ఎప్పుడూ ఆశించలేదు. సినిమాలను కాదు, సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని పెరిగినవాణ్ని. చంటి సినిమాలో మీనాలా నన్ను పెంచారు. ఇంటికి ఆలస్యంగా వచ్చినా కంగారుపడేవారు. మూడు సినిమాలు.. తొలిప్రేమ హిట్ వచ్చిన తర్వాత కూడా రాత్రి ఇంటికి ఆలస్యంగా వెళ్తే ఎందుకింత లేటయిందని నాన్న తిట్టేవారు. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన నేను సినిమాల్లోకి, రాజకీయాల్లోకి వస్తానని అనుకోలేదు. కోట్ల మందికి సంబంధించిన రాజకీయాల్లోకి వచ్చానంటే అది భగవంతుడి రాతే.

## జగన్ నా ఆస్తులు కాజేశారు..!!

**(మొదటిపేజి తరువాయి)** మంత్రి పదవి ఇచ్చి తీసేసినా బాధపడలేదు. ఆ పదవి డోంట్‌కేర్' అని బాలినేని అన్నారు.

**లోపల వేయించాల్సింది వాళ్లను కాదు..** 'రఘురామకృష్ణరాజు ఏదో మాట్లాడితే ఆయన్ను లోపల పెట్టించి కాళ్లు, చేతులు విరగ్గొట్టించారే.. 17 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు భార్య గురించి మాట్లాడితే వారికి బాధ కలగదా' అని జగన్‌ను బాలినేని ప్రశ్నించారు. దీనిపై ఆ రోజే తాను అసెంబ్లీలో ఖండించానన్నారు. పవన్ కల్యాణ్ గురించి పోసానితో మాట్లాడించారని, పవన్ తలచుకుంటే లక్షల మంది జనసైనికులతో తుక్కుతుక్కుగా కొట్టించేవారన్నారు. కుటుంబం గురించి అలా మాట్లాడినందుకే తొమ్మిది నెలల తర్వాత అరెస్టు చేశారని, అదే తానైతే ప్రభుత్వం వచ్చిన మర్నాడే లాఠీతో రాలగొట్టించి లోపల వేయించేవాడినని బాలినేని వ్యాఖ్యానించారు. తాను అయిదుసార్లు ఎమ్మెల్యే, రెండుసార్లు మంత్రి అయ్యానన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్.. తననెప్పుడూ విమర్శించలేదని, బాలినేనిలాంటి మంచివాడు ఉన్నాడని అన్నారని గుర్తుచేసుకున్నారు. ఆ రోజే జనసేనలో చేరకపోవడం తన దౌర్భాగ్యమని బాధపడ్డారు. 'ఈ ప్రభుత్వంలో చిన్నచిన్న కార్యకర్తలను లోపలేశారు. లోపల వేయాల్సింది వాళ్లను కాదు. రూ.కోట్లు సంపాదించినవారిని, స్కాములు చేసినవారిని. పవన్ కల్యాణ్ గురించి జగన్ మాట్లాడుతూ కౌన్సిలర్‌కు ఎక్కువ అన్నారు. అయ్యా జగన్ మీ నాన్న దయతో ముఖ్యమంత్రి అయ్యావు. మళ్లీ అవ్వు చూద్దాం' అని సవాల్ విసిరారు.

**పవన్‌తో సినిమా తీయాలన్నదే కోరిక..** తాను పవన్‌ను కలిసినప్పుడు కొన్ని పత్రికలు, మీడియావారు.. బాలినేని కూటమిని విడగొడతాడని ప్రచారం చేశారని, తనవల్ల ఆయనకు చెడ్డపేరు రాకూడదని బాలినేని వ్యాఖ్యానించారు. పదవి ఆశించి జనసేనలో చేరలేదన్నారు. తన ధ్యేయం పవన్ ఇంకా ఎదగాలని, తన కోరిక ఆయనతో సినిమా తీయాలని అని వెల్లడించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ చర్చించుకొని కష్టపడి పనిచేసిన జనసేన కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చేలా చొరవ చూపాలని కోరారు. తన ప్రాణం ఉన్నంతవరకు పవన్ కల్యాణ్‌తోనే ఉంటానన్నారు.

## ఈ ఏడాది ఎండలు భయంకరమే.. బాబోయ్.!

**(మొదటిపేజి తరువాయి)** అధికంగా నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకుపైగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతోపాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ముఖ్యంగా కేరళలో అతినీలలోహిత కిరణాలు తీవ్రత తీవ్రరూపం దాల్చాయి. వాతావరణ కాలుష్యం, ఓజోను పొరకు రంధ్రాలు తదితర కారణాలతో యూవీ ఇండెక్స్ 'అత్యంత ప్రమాదకర కేటగిరీ'లోకి చేరింది. దీంతో కేరళలోని పలు జిల్లాలో ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఆ జిల్లాలో అతినీలలోహిత కిరణాలు అధికస్థాయిలో ఉన్నట్లు గుర్తించడంతో ఈ నిర్ణయం తీసుకుంది. పలు ప్రాంతాల్లో ఇది 11 పాయింట్లుగా నమోదైంది. '11' దాటితే అత్యంత ప్రమాదకర కేటగిరీలోకి చేరినట్లు లెక్క. యూవీ కిరణాల తీవ్రత పెరిగే కొద్దీ ఓజోన్ పొర మందం తగ్గుతుంది. మనుషుల్లో చర్మ సంబంధిత సమస్యలు, కళ్ల రుగ్మతలకు కారణమవుతాయి. చర్మ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అతినీలలోహిత కిరణాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దీని ప్రభావం ఉంటుందని తెలిపింది. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, మత్స్యకారులు, వాహనదారులు, పర్యాటకులు, చర్మ, కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు నేరుగా అతినీలలోహిత కిరణాల బారినపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, బయటికి వెళ్లేటప్పుడు నూలు దుస్తులు, గొడుగులు, టోపీలు, కంటి అద్దాలు వంటివి ధరించాలని సూచించింది.

# జయహో 'జయకేతనం'

**(మొదటిపేజి తరువాయి)** తదితరులు ప్రసంగించారు. సభా ప్రాంగణంలోకి వెళ్లే మార్గాలకు ఈ ప్రాంత మహనీయులైన





డొక్కా సీతమ్మ, రాజా సూర్యారావు బహద్దూర్, మల్లాడి సత్యలింగ నాయకర్ పేర్లు పెట్టి, ఇక్కడి చారిత్రక నేపథ్యాన్ని గుర్తుకుతెచ్చారు. ప్రధాన వేదికపై జనసేన పేరును తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో రాయించారు. దక్షిణాదిలో కొద్దిరోజులుగా చర్చనీయాంశమవుతున్న త్రిభాషాసూత్రం విధానంపై పార్టీ వైఖరిని చాటుకున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

**జనసైనికుల ఉత్సాహం**

**మేళవించిన దక్షిణాది మాటలు, పాటలు**

సభా ప్రాంగణంలో తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన ప్లకార్డులు దర్శనమిచ్చాయి. ఆయా రాష్ట్రాల కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పవన్ తన ప్రసంగంలోనూ ఆయా భాషల్లో ప్రసంగిస్తూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అభిమానుల్లో జోష్ నింపారు. పవన్ 8.51 గంటలకు ప్రసంగం ప్రారంభించి, 10.30కు ముగించారు. బాల్యం నుంచి తాను ఎదిగిన తీరు, సినిమాల్లోకి ప్రవేశం, రాజకీయ ఆలోచనలు, తన భావజాలం తెలుసుకుని ప్రోత్సహించిన వారిని ప్రసంగంలో ప్రస్తావించారు. గద్దర్‌తో అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పార్టీ స్థాపించాక తనకు అన్నివేళలా అండగా నిలిచిన నాదెండ్ల మనోహర్, హరిప్రసాద్‌లను అభినందించారు. తన భావజాలన్ని గుర్తించి ప్రోత్సహించిన సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడిని సత్కరించి అభిమానం చాటుకున్నారు.

**ఆకట్టుకున్న అలంకరణ..** ఎన్ఆర్ఐ కొల్లిపర ప్రశాంత్ ఆధ్వర్యంలో 450 మందితో 12 రోజులపాటు నిర్మించిన సభా వేదిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేదికపై సుమారు 250 మంది ఆసీనులయ్యారు. కిలోమీటరు దూరం నుంచీ అభిమానులు వీక్షించడం విశేషం. విద్యుత్ వెలుగులు, బాణసంచా మోతలు, జన సైనికుల కేరింతలు, వీరమహిళల నృత్యాలు, నేతల ప్రసంగాలతో ఆద్యంతం అలరించింది. ఇటలీ నుంచి తెచ్చిన అత్యాధునిక సౌండ్ సిస్టమ్స్‌తో కూడిన లైనర్ రేస్ ఆకట్టుకున్నాయి. సభికులకు హరితద్వారాలు స్వాగతం పలికాయి. మన్యంలో డోలీల బాధ నుంచి విముక్తి కల్పించారని పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పెట్టిన ఫ్లెక్సీలు ఆలోచింపజేశాయి. వీఐపీలు, ముఖ్యులు, మీడియా ఇలా అన్నివర్గాలకూ హెూలోగ్రామ్‌తో కూడిన పాసులు జారీ చేశారు. సభ జరిగిన చిత్రాడ గ్రామం గూగుల్‌లో ట్రెండ్ అయ్యింది.

**సభకు పెద్ద సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు, అభిమానులు... వాలంటీర్ల సేవలు...** ఎండ తీవ్రత దృష్ట్యా ఉపశమనానికి ఎక్కడికక్కడ పుచ్చకాయ ముక్కలు, మజ్జిగ, తాగునీరు, ఓఆర్ఎస్, బిస్కట్లు, భోజన సదుపాయం కల్పించారు. ఏడు వైద్య శిబిరాలు, 14 అంబులెన్సులు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. కత్తిపూడి-కాకినాడ మార్గంలో నాలుగు చోట్ల భోజనం సమకూర్చారు. వాలంటీర్లు విశేష సేవలందించగా, పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. పవన్ పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లు, పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశ్నించే పార్టీ.. సమస్యలు పరిష్కరించే పార్టీగా మారింది

**: నాదెండ్ల మనోహర్**

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో జయకేతనం పేరుతో సభను ఏర్పాటుచేశారు. ఈ సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఈ సభలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ ప్రశ్నించే పార్టీ నుంచి ప్రజా సమస్యలను పరిష్కరించే పార్టీగా మారిందంటూ వెల్లడించారు. అలాగే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ఆయన ప్రస్తావించారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొని పవన్ కళ్యాణ్ నిలబడ్డారని, ఆయనకు మరింత అండగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. ఆయన కేవలం రాష్ట్రానికే కాదు.. దేశానికి ఉపయోగపడేలా పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా నిలబడాలన్నారు. అలాగే గతంలో సభలకు అనుమతి ఇవ్వకుండా పోలీసులు ఇబ్బంది పెట్టేవారని, ఇప్పుడు సభకు అనుమతి ఇచ్చిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ సభ జరిగేందుకు ఎంతో కష్టపడిన పార్టీ నేతలు, వాలెంటీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీకి సంబంధించి ఏ కార్యక్రమం చేపట్టినా పవన్ కళ్యాణ్ సొంత డబ్బులు ఇచ్చేవారు అని గుర్తు చేసుకున్నారు.

## రాజధాని అమరావతికి 300 బస్సులు

**ఏర్పాటు చేసిన టీటీడీ!**

**వెంకటపాలెంలో జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి 27,000 మంది భక్తులు హాజరు కానున్నారు. టీటీడీ ఈవో శ్యామలరావు విస్తృత ఏర్పాట్లను వెల్లడించారు. 300 బస్సులను ఏర్పాటు చేశారు. పూల అలంకరణ, భక్తి సంగీత కార్యక్రమాలు, ప్రసాదాల పంపిణీతో కళ్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి.**

వెంకటపాలెంలో శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని 27,000 మంది భక్తులు వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు వెల్లడించారు. శుక్రవారం ఆలయం ముందు ఉన్న క్యాంపు కార్యాలయంలో టీటీడీ అధికారులు, జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సీఆర్డీఏ పరిధిలోని వెంకట పాలెంలో మార్చి 15 శనివారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కల్యాణోత్సవానికి ఏర్పాట్లు



పూర్తి అయ్యాయని టిటిడి ఈవో వెల్లడించారు. సీఆర్డీఏ పరిధిలోని 24 గ్రామాల ప్రజలు వేంకట పాలెం చేరేందుకు వీలుగా టిటిడి దాదాపు 300 బస్సులను ఏర్పాటు చేసింది. తుళ్లూరు, తాడేపల్లి, తాడికొండ, మంగళగిరి మండలాల ప్రజలు సులువుగా కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు వీలుగా బస్సులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా విజయవాడ నుండి అమరావతికి బస్సు సౌకర్యం విరివిగా ఉన్న నేపథ్యంలో మందడం నుండి ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశారు. తద్వారా మందడం నుండి కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకునేందుకు బస్సు సౌకర్యం కల్పించింది. అదేవిధంగా శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, పరిసర ప్రాంతాల్లో పుష్పాలంకరణ చేసేందుకు వేగంగా పనులు జరుగుతున్నాయి. దాదాపు 4 టన్నుల ఫ్లవర్స్, 30,000 క్లట్ ఫ్లవర్స్, ఆలయంలో మామిడి, అరటి, టెంకాయ తోరణాలతో అలంకరించనున్నారు. శ్రీవారి కల్యాణానికి పూలమాలలు టిటిడి గార్డెన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4 గం.ల నుండి 5 గం.ల వరకు చెన్నైకి చెందిన శ్రీమతి నిత్యశ్రీ మహదేవన్ గ్రూప్ ఆధ్వర్యంలో భక్తి సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి. సాయంత్రం 5 గం.ల నుండి 6.15 గం.ల వరకు చెన్నైకి చెందిన ప్రియా సిస్టర్స్ అన్నమాచార్య సంకీర్తనలను కల్పించనున్నారు. తదనంతరం కల్యాణోత్సవంలో శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కీర్తనలను ఆలపించనున్నారు. శ్రీనివాస కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు శ్రీవారి లడ్డు, పసుపు, కుంకుమ ప్యాకెట్, పసుపు దారం, కంకణాలు, శ్రీవారి పుస్తక ప్రసాదం, కల్యాణోత్సవం అక్షింతలు కలిపి ఒక బ్యాగ్ లో పంపిణీ చేయనున్నారు. శ్రీనివాస కల్యాణ వేదిక ప్రాంగణం ప్రాంతంలో 5 వేల ఫ్లడ్ లైట్లు, 25 జనరేటర్స్, 18 ఎల్ఈడీ స్క్రీన్ లు, దశావతారాలు, శ్రీవేంకటేశ్వరుడు, శ్రీ పద్మావతీ అమ్మవార్ల కటౌట్లు, ఆలయం పరిసరాలలో 60 తోరణాలతో పాటు శ్రీవేంకటేశ్వర ఆలయంలో విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### ప్రజల దృష్టి మళ్లించేందుకే మీటింగ్!

## తమిళనాడు సీఎం స్టాలిన్‌పై కిషన్ రెడ్డి ఫైర్

తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం చేసిందేం లేక.. ప్రజల దృష్టిని మళ్లించడానికి డీలిమిటేషన్‌పై మీటింగ్ అంటూ కొత్త సమస్యలను



లేవనెత్తుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని, ఈ అంశంపై చర్చించేందుకు ఆయన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధాన పార్టీల నేతలతో ఓ మీటింగ్ ఏర్పాటు చేయబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆహ్వానాలు పంపారు. ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి స్పందిస్తూ.. స్టాలిన్‌పై విమర్శల వర్షం కురిపించారు. ఆయన మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఈ 4 సంవత్సరాలలో స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే భారీ అవినీతి, శాంతిభద్రతలలో భారీ వైఫల్యాలు, పన్నులు, విద్యుత్ ఛార్జీల పెంపుదలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని, ఈ అంశాలను పక్కదారి పట్టించడం తప్పా ఇంకేం చేయడం లేదని అన్నారు. రూ.1,000 కోట్ల విలువైన లంచాలకు సంబంధించిన పత్రాలను వెలికితీసిన తర్వాత తమిళనాడులో మద్యం సరఫరా చేసే కంపెనీలపై జరుగుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడుల నుండి దృష్టిని మళ్లించాలని డీఎంకే డీలిమిటేషన్‌పై మీటింగ్ పెడుతోందన్నారు. జాతీయ విద్యా విధానాన్ని మసకబారడానికి డీఎంకే కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇటీవలె తమిళనాడు రాష్ట్ర బడ్జెట్ 2025-26 సందర్భంగా రూపాయి చిహ్నం స్థానంలో తమిళ భాషలో ఆర్ఎస్ అని పెట్టడం రాజ్యాంగాన్ని ధిక్కరించడమే అన్నారు. డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా బహిరంగంగా ప్రకటించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# మహానంది క్షేత్రంలో భక్తుల సందడి

**మహానంది మార్చి 14 సూర్య న్యూస్ :** మహానంది క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది శుక్రవారం హెూలీ పండగ సందర్భంగా సెలవు దినం కావడం, పెళ్లి ముహూర్తాలు




ఉండడంతో వధూవరుల బంధువులు తో అధిక సంఖ్యలో భక్తులు మహానందికి తరలివచ్చారు. కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ మహానందీశ్వర స్వామివారికి అభిషేకం, శ్రీ కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మహానంది ఆలయంతో పాటు వినాయకనంది, గరుడనందిలో భక్తులు పూజలు నిర్వహించారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన బోడెద్దుల వారి పెళ్ళిలో కర్నూలు - కడప కాలువ అభివృద్ధి అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డి నూతన వధూవరులైన ప్రవంత్ శ్వేతా దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహానంది మండలం అధ్యక్షురాలు కుమారు యశస్విని, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

## బారాషాహీద్ దర్గా అభివృద్ధికి నిధులు కోసం

# పోరాటం చేశాను

**: రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**నెల్లూరు మార్చి 13 సూర్య న్యూస్** దక్షిణ భారతదేశంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా బారాషహీద్ దర్గాను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్








తెలిపారు. బుధవారం సాయంత్రం బారాషహీద్ దర్గా ఉత్తర, దక్షిణ ముఖద్వారాల నిర్మాణ పనులకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధ ర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కమిషనర్ సూర్యతేజతో కలిసి కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నుడా, మున్సిపల్ కార్పొరేషన్‌లో అందుబాటులో వున్న నిధులను వినియోగించి దర్గా ఆర్చి నిర్మాణ పనులు మొదలు పెడుతున్నట్లు చెప్పారు. దక్షిణ భారతదేశంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా బారాషహీద్ దర్గా సమగ్ర అభివృద్ధికి పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేసి టూరిజం డిపార్టుమెంటుకు పంపనున్నట్లు చెప్పారు. దర్గాలో మసీదు నిర్మాణానికి ముఖ్యమంత్రి మంజూరు చేసిన 5కోట్ల నిధుల మంజూరుకు కూడా కృషిచేస్తున్నట్లు చెప్పారు. రొట్టెల పండుగ నాటికి ఆర్చి నిర్మాణాలు పూర్తి చేస్తాము అని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ 85లక్షలతో ఆర్చి నిర్మాణ పనులను తమ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. రొట్టెలపండుగ నాటికి ఈ ఆర్చి నిర్మాణాలు పూర్తి చేసి దర్గాకు సరికొత్త శోభన తీసుకొచ్చేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. మసీదు నిర్మాణానికి కూడా నిధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఆర్చి నిర్మాణాలకు నిధుల మంజూరుకు కృషి చేసిన కలెక్టర్, కమిషనర్‌కు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న శ్రీధర్‌రెడ్డి అని అబ్దుల్ అజీజ్ అన్నారు. అభివృద్ధి పనులకు ఎక్కడి నుంచైనా నిధులు తెచ్చి నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రాష్ట్రంలోనే నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నెంబర్‌వన్ గా నిలుపుతాడన్నారు. బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు ప్రణాళికలురూపొందిస్తున్నట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధానములో

# పౌర్ణమి పూజలు

**గుంతకల్లు మార్చి 14 సూర్య న్యూస్ :** ఆలూరు రోడ్ లోని శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధానము సమీపమున నూతనంగా శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం నిర్మాణం



లో భాగంగా హెూలీ పండుగ పౌర్ణిమ సందర్భంగా శ్రీసత్యనారాయణ వ్రతం సామూహికంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, నవగ్రహ పుజ



సత్యనారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకలు జరిగినవి. అనేక భక్తాదులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ నిర్మాణ అధ్యక్షులు ఎన్.రవి, కార్యదర్శి కె.రాజారామ్, కోశాధికారి ఎల్.కృష్ణ ప్రతి పౌర్ణిమ రోజున సత్యనారాయణ వ్రతము నిర్వహిస్తామని తెలియ చేశారు. మౌళి, సురేష్, పద్మనాభశర్మ తదితరులు చాలా సంతోషంగా ఉందన్నారు. మన గుంతకల్లు పట్టణంలో సత్యనారాయణ స్వామి దేవాలయ నిర్మాణం వలన సామాన్య ప్రజలు కూడా సత్యనారాయణ వ్రతము చేసుకొనేందుకు అనుకూలంగా ఉన్నదని తెలియచేశారు.

# కమనీయం...ప్రసన్నుడి కళ్యాణం

## రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం... కొండ బిట్రగుంటలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

## బిట్రగుంట ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారాలు అందిస్తాం: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**బిట్రగుంట మార్చి 14 సూర్య న్యూస్** జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి



బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. స్వామివారి దివ్య కళ్యాణ మహెూత్సవాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో వేద పండితులు కన్నుల పండువగా నిర్వహించగా, వేల సంఖ్యలో విచ్చేసిన భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించారు. గోవింద నామస్మరణలతో కొండ బిట్రగుంట మారుమోగింది. తొలుత శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర, కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ లాంఛనాలతో స్వామి, అమ్మవార్లకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రములు సమర్పించారు. అంతరం అశేష భక్తజనంతో కలిసి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దివ్య కల్యాణ మహెూత్సవ వేడుకలోని అద్భుతమైన ప్రతి ఘట్టాన్ని కూడా వేద పండితులు భక్తులకు సాక్షాత్కరింపచేయగా, మంత్రి భక్తిశ్రద్ధలతో వీక్షించారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామి, అమ్మవారిని మంత్రి,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలతో ఘనంగా సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ దేవాదాయ శాఖ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామిని దేవాదాయ శాఖ మంత్రిగా మూడోసారి దర్శించుకోవడం, బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం అదృష్టం, పూర్వజన్మ సుకృతంగా చెప్పారు. కొండ బిట్రగుంట ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని,



వారికి దేవాదాయ శాఖ తరపున బిట్రగుంట ఆలయ పరిధిలో ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా అన్నివిధాల సహకారం



అందిస్తామని చెప్పారు. 12.50 కోట్ల రూపాయలతో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకి శ్రీకారం చుట్టారని, అన్ని పనులు కూడా టెండర్లు పూర్తయి మొదలవుతున్నట్లు చెప్పారు. ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం, ఈవో కార్యాలయం, విశ్రాంతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. తిరుమల తరువాత దక్షిణాదిన బిట్రగుంట క్షేత్రము అత్యంత ప్రసిద్ధి చెందినదని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర మాట్లాడుతూ 27 సంవత్సరాల క్రితం రెండు లక్షల రూపాయలతో శిధిలావస్థలో ఉన్న ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభించామని చెప్పారు. ఆనాటి నుంచి నేటి వరకు కూడా ప్రభుత్వాల సహకారంతో బిట్రగుంట ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కావలి ఎమ్మెల్యేగా కృష్ణారెడ్డి ఎన్నికైనప్పటి నుంచి



ఆలయ అభివృద్ధికి నిరంతరం ఆలోచన చేస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి సారథ్యంలో ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆలయాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామ్యం కావడం భగవదనుగ్రహంగా భావిస్తున్నట్లు బీద రవిచంద్ర చెప్పారు. 2028 బ్రహ్మోత్సవాల నాటికి ఆలయంలో శాశ్వతంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కావలి శాసనసభ్యులు దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తన గురుతుల్యులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో కలిసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం, మొదటిసారిగా ఒక దేవాదాయ శాఖ మంత్రి బిట్రగుంట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. రూ. 1.85 కోట్లతో ఆలయానికి కాంపౌండ్ వాల్, 2.65 కోట్ల టిటిడి నిధులతో గాలిగోపురం నిర్మాణ పనులు త్వరలోనే మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. కళ్యాణ కట్ట, కళ్యాణ మండపం, అన్నదాన సత్రం నిర్మాణాలు మొదలైన ఆలయ అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున దాతలు ముందుకొస్తున్నారని, వారందరి సహాయ సహకారాలతో, దేవాదాయ శాఖ నిధులతో బిట్రగుంట ఆలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయనున్నట్లు కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ఈవో అరవ రాధాకృష్ణ, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ వాకర్స్ ఆకాశమే హద్దుగా

# హెూళీ సంబురాలు..!

### హెూళీ పండుగ వేళా పోలీసుల ఆంక్షలు

### అతిక్రమించ కుండా హెూళీ జరుపుకున్న పట్టణ ప్రజలు

**మణుగూరు మార్చి 14 సూర్య న్యూస్ :** నేతాజీ శుభాష్ చంద్రబోస్ స్టేడియంలో ఆకాశమే హద్దుగా నేతాజీ వాకర్స్ ఆధ్వర్యంలో హెూళీ సంబురాల వేడుకలు అంబరాన్నంటాయి. శుక్రవారం హెూళీ పండుగ





సందర్భంగా చిన్న పెద్ద అనే భేదం లేకుండా కులమతాలకు అతీతంగా ఒకరినొకరు కలర్ ఫుల్ రంగులు చల్లుకుంటూ హెూళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలో కూడా చిన్నారులు, యువత, మహిళలు తారతమ్యం లేకుండా రంగులు ఒకరిపై ఒకరు జల్లుకుంటూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. నేతాజీ వాకర్స్ పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కలిసి హెూళీ శుభాకాంక్షలు తెలిపారు. హెూళీ పండుగ వేళా పోలీసులు ఆంక్షలు విధించారు. పోలీసుల ఆంక్షలు అతిక్రమించకుండా మణుగూరు పట్టణ ప్రజలు హెూళీ సంబురాలు సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులు మాజీ ఎంపీటిసి రావులపల్లి రామమూర్తి, బిఆర్ఎస్ సీనియర్ నేత తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వడ్డాణం రమేష్, గోల్డ్ షాప్ శంకర్, కనుకు రమేష్, కాంపాటి ప్రసాద్, రామిరెడ్డి, శ్రీనివాస్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, రావులపల్లి చేతన్ స్టాలిన్, మాలోత్ భద్రు, అమర కిరణ్, బాబూరావు, నరసింహారావు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా విధులు నిర్వర్తించక పోతే,

# వేటు తప్పదు:మున్సిపల్ చైర్మన్

**హిందూపురం మార్చి 14సూర్య న్యూస్** పురపాలక సంఘంపరిధిలో పనిచేసున్న వర్కర్లుసక్రమంగా విధులు నిరాహించక పోతే విధుల నుండి తొలగించడం జరుగుతుంది అని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో



మునిసిపల్ చైర్ పర్సన్ డి .ఈ. రమేష్ మరియు మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ఫిట్టర్లు మరియు వాటర్ మెన్ లతో సమావేశం నిర్వహించడం జరిగింది. వేసవి కాలం మొదలైనది కావున నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని వార్డులలో వాటర్ లీకేజ్ లు ఎక్కడెక్కడ ఉన్నాయో కనుక్కొని ఆ లీకేజ్ లను అరికట్టి నీటి సమస్యలు లేకుండా చేయాలని, అన్ని వార్డులలో కొళాయి నీరు పంపిణీ చేయాలని , మద్యం సేవించి విధులను నిర్వర్తిస్తున్నట్టు తెలిస్తే, వారిపైన తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ. మోహన్, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, ఏ.ఈ. శంకర్, టీ.ఓ. ఆనంద్ రాజు, ఫిట్టర్లు,వాటర్ మెన్ లు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు

**చింతలపూడి మార్చి 14 సూర్య న్యూస్ :** మండలంలోప్రజా సమస్యలపై ప్రజలను చైతన్య పరచటానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా చింతలపూడి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చింతలపూడిలో నిర్మాణంలో గత 13, సంవత్సరాలుగా నత్త నడకన నడుస్తున్న నూరు పడకల ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 2012 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చే మంజూరు చేయబడి ఐదు కోట్ల నలభై నాలుగు లక్షల అంచనా వ్యయంతో అప్పటి శాసనసభ్యులు మద్దాల రాజేష్ చే శంకుస్థాపన చేయబడిన ఈ ప్రదేశం 2020 వరకు నిర్మాణాలు ఏమి చేయక నిర్జీవంగా ఉండేది. 2014 నుండి 2019 వరకు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఈ నూరు పడకల ఆసుపత్రి శంకుస్థాపన పైలాన్ వైపు కన్నెత్తి కూడా చూడలేదని, 2019 లో ఏర్పడిన కొత్త ప్రభుత్వం మరలా దీని నిర్మాణానికి 25 కోట్లు వ్యయం పెంచి అప్పటి ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని, స్థానిక శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలీజా శంకుస్థాపన చేసి నిర్మాణం ప్రారంభించారని 70 శాతం పనులు పూర్తయినా మిగిలిన పనులన్నీ నత్తనడకన నడుస్తున్నాయని, చింతలపూడి మండలమే కాకుండా చుట్టుపక్కల ఐదారు మండలాల



నూరు పడకల ఆసుపత్రి నిర్మాణ పరిశీలన చేస్తున్న సిపిఎం బృందం



నిర్మాణం ఆగిపోయిన నాగిరెడ్డిగూడెం కాలనీ ఇళ్ళు పరిశీలన

ప్రజలకు ఈ నూరు పడకల ఆసుపత్రికి చాలా అవసరం అని, నిర్మాణం ఆలస్యం కారణంగా ప్రజాధనం 20, కోట్లు రూపాయలు అంచనా పెరిగి ప్రజాధనం వృధా అయిందని, ప్రజలకు రోగాలు వ్యాపిస్తున్నంత ఉధృతంగా రోగాలు నివారించే ఈ నూరు పడకల ఆసుపత్రి నిర్మాణం జరగట్లేదని, ప్రజలకు అవసరమయ్యే ఇటువంటి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్కడనుండి నాగిరెడ్డిగూడెం 2022 లో అప్పటి ప్రభుత్వం పెద్ద ఎత్తున తలపెట్టిన కాలనీ నిర్మాణాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. సుమారు 300 వరకు ఉన్నటువంటి ఈ కాలనీ నిర్మాణం 200 పైగా ఇళ్లు సగం నిర్మాణం జరిగే ఆగిపోయాయని, ఈ కాలనీ లబ్ధిదారులు స్తోమత లేక కొంతమంది నిర్మాణమే మొదలు పెట్టలేకపోయారని, చాలామంది లబ్ధిదారులు అధికారుల ద్వారా 35, వేల రూపాయలు కాంట్రాక్టర్ కి చెల్లించితే నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పిన డబ్బులు చెల్లించిన వారందరికీ పూర్తి నిర్మాణం చేసి బాధ్యులకు అప్పగించలేదని, అప్పుచేసి ఇచ్చిన 35, వేలకు తోడు లబ్ధిదారులు లక్షకు పైగా పెట్టుబడి పెడితే గాని కాలనీ ఇల్లు నిర్మాణం పూర్తి కాదని, కొందరు లబ్ధిదారులు సిపిఎం బృందానికి తెలియజేశారని, ప్రభుత్వం వెంటనే లబ్ధిదారులకు అదనపు నిధులు కేటాయించి కాలనీ నిర్మాణం పూర్తిగా వించాలని సిపిఎం మండల కన్వీనర్ పి. పాండురంగారావు అన్నారు. చైతన్య యాత్ర బృందానికి సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్. సూర్య కుమార్, కురిసెట్టి అనురాధ నాయకత్వం వహించారు. ఈ ప్రజా చైతన్య యాత్రలో మండల కమిటీ సభ్యులు ఎం. వరలక్ష్మీదేవి ,డి.సత్యనారాయణ, సిఎచ్. సులోమాను పాల్గొన్నారు.

సూర్య



### ప్రజలందరికీ రంగుల పండగ
# హెూలీ శుభాకాంక్షలు

**సమైక్యతకు అద్దం పట్టే హెూలీ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి:ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల టౌన్ మార్చి 14 సూర్య న్యూస్** రంగుల పండుగ హెూలీ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నెరవాడ దగ్గర ఉన్న ఆర్ఆర్ పరివార్ డాబా నందు ప్రవీణ్ కుమార్ ,సుధీర్ రెడ్డి , సునీల్ రెడ్డి వారి టీం ఏర్పాటు చేసిన హెూలీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా జరుపుకునే హెూలీ పండుగ మన జీవితాల్లో కొత్త రంగులు నింపాలని ఈ రంగుల పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.వసంత కాలంలో మన ఆరోగ్యం కోసం నిర్వహించుకునే హెూలీ పండుగను రసాయనాలు ఉపయోగించి కలుషితం చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలందరికీ ఫిరోజ్ విజ్ఞప్తి చేశారు.కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్ఎండి ఫిరోజ్ భరోసా ఇచ్చారు.ఈ హెూలీ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ ఫిరోజ్ మరోసారి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువత ,తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





### పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్ట్ చొరవ
# ఇతరులకు స్ఫూర్తిదాయకం


**కోవూరు మార్చి 14 సూర్య న్యూస్** సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా పదో తరగతి చదువుతున్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నీ విద్యార్థులకు. పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోవూరు ఎస్ డబ్ల్యూ పరిధిలోని 7 వసతి గృహాల్లోని విద్యార్థులకు శుక్రవారం హెూలీ పర్వదినం సందర్భంగా వాచీలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రైనీ డి.ఎస్.పి శివప్రియ మాట్లాడుతూ పదో తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని ఈ దశలోనే విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు గత మూడు సంవత్సరాలుగా ఇటువంటి మంచి కార్యక్రమం చేపడుతున్న ట్రస్టు నిర్వాహకులు పెద్ది మారుతి నాగార్జున సత్యవతి దంపతులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ నరసింహమూర్తి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో చదువుకొని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు ట్రస్ట్ నిర్వాహకులు ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు నూరు శాతం ఫలితాలు సాధించి మంచి భవిష్యత్తును అందుకోవాలని అన్నారు కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినులు సెల్ఫోన్ సోషల్ మీడియా పట్ల ఆకర్షితులు కావద్దని పిలుపునిచ్చారు ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఓ తిరుపతయ్య సంక్ తదితరులు పాల్గొన్నారు.





### ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు
# 20000 ఆర్థిక సాయం

**పులివెందుల మార్చి 14 సూర్య న్యూస్:** పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు



సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్) పులివెందుల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి రైతు విభాగ అధ్యక్షులు తనవంతు గా 20000 ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ విగ్రహన్ని పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్) ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రఘురామి రెడ్డి మరియు రాయలసీమ యూత్ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి మరియు రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారుల రక్షణ చట్టం గురించి....
# ప్రజల్లో అవగాహన అవసరం

**సామాజిక కార్యకర్త రాయదుర్గం బి ఎం నాదే ఆలీ (నాదల్)**

**రాయదుర్గం మార్చి 14 సూర్య న్యూస్** మార్చి 15 నా ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులకు హక్కుల చట్టం పట్ల అవగాహన అవసరమని మన భారత ప్రభుత్వం 1989 మార్చి 15 ని వినియోగదారుల దినోత్సవం గా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మనం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని మార్చి 15న జరుపుకుంటున్నాం. వినియోగదారుల రక్షణ చట్టాలను, వినియోగదారుల హక్కులను సంరక్షించే ఉద్దేశంతో కోసం శాసనం ద్వారా ఆమోదించారు. ఈ చట్టం వినియోగదారులకు అన్ని రకాల మోసాలు మరియు అవకతవకల నుండి రక్షణకు కల్పించి పరిష్కారం, నివారణ మార్గం ద్వారా వారికి నష్టపరిహారం అందించడంలో తోడ్పాటు అందిస్తుంది. ఈ చట్టం వినియోగదారులకు ఎలాంటి వ్యాయాప్రాయాసాలు త్వరిగతిన న్యాయాన్ని కల్పిస్తుందని న్యాయాన్నిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త రాయదుర్గం బి ఎం నాదల్ పేర్కొన్నారు. వస్తువులు కొనుగోలు చేసే వినియోగదారులు తినే ఆహారం నుంచి తీసుకునే బట్టలు వరకు అన్ని కల్తీలతో వినియోగదారులను మోసపోతూనే ఉన్నారు. ఒక డబ్బు నష్టపోవడం బాధాకరమని తినే ఆహారంలో కల్తీల వల్ల రోగులవుతున్నారు. రైతులకు ఇచ్చే విత్తనాలు, ఎరువుల్లో కల్తీ ల వల్ల అన్నదాతలు బలి అవుతున్నారు. దీనికి అడ్డుకట్ట వెయలంటే ముందుగా వినియోగదారులు సమాచారం పొందే హక్కు గురించి తెలుసుకోగలిగితే ఇటువంటి మోసాల నుంచి రక్షణ




పొందవచ్చు. వినియోగదారులకు రక్షణగా తూనీ కొలతల శాఖలు కలుషిత ఆహార నియంత్రణ విభాగాలు, ఫిర్యాదులో పరిష్కరించటానికి వినియోగదారుల చట్టం అందుబాటులో ఉన్నాయి. అయితే వీటిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన అవసరమని బి ఎం నాదల్ తెలియజేశారు. వ్యాపార వర్గాలు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలి. వ్యాపారానికి వినియోగదారులు ఎంత అవసరమో వినియోగదారుడికి వ్యాపారం కూడా అంతే అవసరమని, వ్యాపార వర్గాలు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని, తాము కూడా ఒక వినియోగదారు డినని గుర్తిస్తూ మోసపూరిత ఘటనలు తమ వ్యాపారంలో జరగకుండా చూడాలని అలాగే వినియోగదారుడికి సరైన న్యాయం జరిగినప్పుడు వినియోగదారుల ఫోరంలో తప్పనిసరిగా ఫిర్యాదు చేయడానికి సామాజిక కార్యకర్త బి ఎం నాదల్ తెలిపారు. వస్తువుల కొనుగోలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని, కొన్న వస్తువుకు బిల్లు తీసుకోవాలని, ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన వస్తువులను ఎంపిక చేసుకోవాలని, తూనికలు, కొలతల విషయంలో కూడా జాగ్రత్తగా వహించాలని, వస్తు సేవలన్నీ పాటించినప్పుడు ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు వినియోగదారుల ఫారం లో ఫిర్యాదు చేయడం ద్వారా నష్టపరిహారం పొందవచ్చని తెలిపారు. నిజజీవితంలో ఇటువంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు మన చుట్టూ ఉన్న వారిని కూడా చైతన్యవంతులుగా చేయడం సామాజికంగా ప్రతి ఒక్కరూ బాధ్యత గా గుర్తించాలని సామాజిక కార్యకర్త రాయదుర్గం బి ఎం. నాదల్ తెలిపారు.

### భావన ఇంగ్లిష్ మీడియం స్కూల్ లో
# క్లాస్ డే కార్యక్రమం

**భావన స్కూల్ యాజమాన్యం:రాజ్ గోపాల్**

**రాయదుర్గం మార్చి 14 సూర్య న్యూస్** పట్టణంలోని భావన ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు క్లాస్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు చాలా మంది ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థుల నృత్యప్రదర్శనలు, డ్యాన్స్ కార్యక్రమాలు, కల్చరల్ యాక్టివిటీస్, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు కనువిందు చేశాయని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియ జేశారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించి విద్యార్థులలో ని ప్రతిభను బయటికి తీసి వారిని తీర్చిదిద్దుతామని తెలియజేసిన భావన స్కూల్ కరస్పండెంట్ రాజ్ గోపాల్.భావన స్కూల్ భవ్య శ్రీ పేరెంట్ మండి జానకి రాముడు మాట్లాడుతూ భావన ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు తమ పిల్లల్ని చదివిస్తున్నానని నాణ్యమైన విద్యను అందిస్తున్న భావన స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పిల్లలకు విద్యబుద్ధులతో పాటు వారికీ మన సంస్కృతి, సంప్రదాయాల గురించి చక్కగా నేర్పిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఇందిరా, జీవిత,నాజీమా,శషికళ, దీపిక, మౌనిక మరియు టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### శివ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన నరేష్

**పామిడి మార్చి 14 సూర్య న్యూస్** పట్టణంలో నివాసం ఉంటున్నటువంటి ఎల్లప్ప కుమారుడు శివ గత కొన్ని నెలలుగా కాలికి ఇన్ఫెక్షన్ అయ్యి తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున దీనిని గమనించిన పామిడి పట్టణానికి చెందిన వాసవి రెడీమేడ్ బట్టల వ్యాపారి నరేష్ శుక్రవారం నిత్యవసర సరుకులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు అనంతరం శివ కుటుంబ సభ్యులు ఎంఆర్పిఎస్ ఓబులేసు మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని మనసున్న మారాజుల ఎవరు ఏమాత్రం సహాయం అడగకనే అందించిన మహానుభావులు నరేష్ కుటుంబ సభ్యులను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ రామాంజనేయులు శివ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### అంగరంగా వైబోవంగా శ్రీ కనుమ భువిళా సమేత
# లక్ష్మి నరసింహ స్వామి రాథోత్సవం

**చిలమత్తూరు మర్చి 14సూర్య న్యూస్ :** మండల కేంద్రం లో వెలసిన శ్రీ కనుమ భువిళాసమేత లక్ష్మి నరసింహ స్వామి రాథోత్సవం మండలం లోని ప్రజల భక్తధులు సమక్షంలో పోలీసుల పర్యవేక్షణ లో నాయకులు,అధికారులు సమక్షంలో శుక్రవారం అంగ రంగా వైభోవంగా జరిగింది, ఉదయం 3గంటలకు లక్ష్మి సామెత స్వామి వారి విగ్రహల ను యంతో శోభయమానంగా రాక రకాల పళ్ళు, పూహపాలతో అలకరించారు, విశేష పూజలు జరిపారు, ఆలయం నుంచి విగ్రహాలను ఊరేగింపు గా తీసుకొని వచ్చి రథం పై ఉంచి 3 గంటలకురథంను ఆలయ కమిటీ, అధికారులు, నాయకులు రథం ను భక్తులు సమక్షంలో లాగారు, అనంతరం నరసింహ నామస్మరణ లతో స్వామి ని కోలుచు కున్నారు, యువకులు రథం ను లాగినపుడు నమో నారాయణ, నమో నరసింహ అంటూ జె జె లు పలికారు, రాథోత్సవం ను తిలకించడానికి వచ్చే భక్తులు కోసం మజ్జిగ, పానకం, పెరుగన్నం, పులియోగ్రీ, ఇలా భక్తదులు వారి శక్తి మేర ప్రసాదం ను పంపిణి చేశారు, ఎక్కడ ఎటువంటి తప్పులు జరగకుండా ఆలయ అధికారులు యంతో జాగ్రత్త గా రాథోత్సవంను జరిపారు, ఈ కార్యక్రమం లో పోలీసులు సేవలు అమోగం అని చెప్పాలి.



### వాడపల్లి వెంకన్నకు...
# లక్ష రూపాయలు విరాళం

**ఆత్రేయపురం మార్చి 14 సూర్య న్యూస్ :** వాడపల్లి వేంకటేశ్వరస్వామి కి భక్తులు విరాళం అందజేశారు. కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన ఆత్రేయపురం మండలం వాడపల్లి ఏడువారాల వెంకన్నకు జొన్నాడ కు చెందిన తాడి సత్య వంశీ రెడ్డి , శ్రావ్య దంపతులు వారి కుటుంబ సభ్యులు కలిసి సుమారు 1,11,116 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ సూపర్డెంట్ శ్రీనివాస్ వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందించేసి సత్కరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరావు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.



# మూడు పువ్వులు ఆరుకాయలుగా మద్యం వ్యాపారం..!

**కాసుల పంటగా మారిన బెల్ట్ షాపులు..?**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 14 సూర్య న్యూస్** జిల్లా లోని వీరులపాడు మండలం అల్లూరు గ్రామ శివారులో తోటమూల జుజ్జూరు, మండలంలో పచ్చని పల్లెల్లో రాత్రి పగలు తేడా లేకుండా ఎనీ టైం బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.మద్యం షాప్ పక్కనే మద్యపాన ప్రియుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వాటర్ బాటిల్ 30 రూపాయలకు అమ్ముతూ అందిన కాడికి దోచుకుంటున్నారు. ఒకే గ్రామ శివారు ప్రాంతంలోనే లైసెన్స్ కలిగిన రెండు మద్యం షాపులు ఏర్పాటు చేయడం పట్ల మహిళలు ఆందోళనకు సిద్ధమవుతున్నారు.సంబంధిత శాఖ అధికారులు నిద్రావస్థలో ఉన్నారు.వీరులపాడు మండల పరిధిలో ఎక్సైజ్ శాఖ ఆదేశాల ప్రకారం మూడు మద్యం షాపులకు అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయి,మండలంలో 22 గ్రామపం చాయతీలు ఉన్నాయి మొత్తం జనాభా 50 వేలకు పైగా ఉన్నారు.మద్యం షాపులు నిర్వాహకులు ఒక షాపును వెల్లంకి గ్రామంలో రెండో షాపు అల్లూరు గ్రామ శివారు మూడవ షాపు జుజ్జూరు గ్రామ




శివారు తోట మూల వద్ద ఏర్పాటు చేశారు,ప్రతి గ్రామంలో రెండు నుంచి ఐదు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకునేందుకు షాపుల నిర్వాహకులు ఆదేశాలు ఇవ్వడంతో ప్రతి కాలనీలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారు.దీంతో షాపుల నిర్వాహకులు బెల్ట్ షాపులు నిర్వహించుకునే వారి వద్ద నుండి క్వాటర్ బాటిల్ కు ఎమ్మార్పీ పై 20 రూపాయల వరకు అక్రమంగా వసూలు చేస్తూ షాపు నిర్వాహకులు లక్షల సంపాదిస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మందు బాబులకు గుడ్ న్యూస్ (భారీగా మద్యం రేట్లు తగ్గిస్తామని చెప్పి) మాట దేవుడికి ఎరుక... షాపు నిర్వాహకులకు మాత్రం కాసులు వర్షం కురుస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు.ప్రతి గ్రామంలో త్రాగునీరు ప్రజలకు అందుతుందో లేదో తెలియదు గాని మద్యం ప్రియులకు మాత్రం ఎనీ టైం మద్యం దొరికే వెసులుబాటు అయితే షాపు నిర్వాహకులు కల్పిస్తున్నారు దీంతో ఆయా గ్రామాల మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ గ్రామాల్లో ఏం జరుగుతుందో తెలియనట్లుగా ఉదాసీనతగా వ్యవహరించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**మండల విద్యాశాఖ అధికారులు**

**గోరంట్ల మార్చి 14 సూర్య న్యూస్** మండలంలోని పరీక్షా కేంద్రాల లో పదవ తరగతి రాసేటటువంటి విద్యార్థులకు ఐదు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు కే. జాన్ రెడ్డప్ప, కే గోపాల్ లు తెలిపారు, జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్, మరియు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఏ బి సెంటర్లు శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్, జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ పాఠశాలలను కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, గోరంట మండల వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్నటువంటి విద్యార్థులు సుమారు 1170 మంది ఈ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు, అలాగే పైన తెలిపిన ఐదు పరీక్ష కేంద్రాలకు 67 మంది నీ ఇన్విజిలేటర్ గా మరియు ప్రతి సెంటర్కు చీఫ్ సూపరింటిండేంట్ డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు,అలాగే ప్రతి సెంటర్లో కూడా పరీక్షలు రాసేటటువంటి విద్యార్థిని విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ప్రతి గదికి లైట్లు ఫ్యాన్లు మరియు ఫర్నిచర్ ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అలాగే తాగునీటి సమస్య కూడా లేకుండా ప్రతి సెంటర్లో కూడా తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు, వైద్య అవసరాల నిమిత్తం పారామెడికల్ స్టాఫ్ ను కూడా నియమించడం జరిగిందన్నారు, అలాగే పోలీసువారి సహాయ సహకారాలతో పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు అవుతుందన్నారు.అలాగే మండల వ్యాప్తంగా పరీక్ష జరిగే సమయాలలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని జిరాక్స్ సెంటర్ల దుకాణాలకు నోటీసులు పంపడం జరిగిందన్నారు.కనుక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతాయని విద్యార్థిని విద్యార్థులు సౌకర్యంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.

## ఘనంగా ముగిసిన...
# తితిదే ధార్మిక కార్యక్రమాలు

**రుద్రవరం మార్చి 14సూర్య న్యూస్ :** లోకహితమే మతం కావాలని, లోక హితాన్ని కాంక్షించని ఏ మతం కూడా సమాజానికి ఎటువంటి ఉపయోగం ఉండదని, అందుకే





సనాతన ధర్మం ఏ కార్యక్రమం మొదలు పెట్టినా లోకా సమస్తా సుఖినోభవంతు అనే ద్యేయ వాక్యంతో పనిచేస్తుందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, రుద్రవరం మండలం, చిన్నకంబలూరు గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. వాసాపురం వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధానార్చకులు వారణాసి గోపి శర్మ, మహిళలకు ఆచారాలు వ్యవహారాలు గురించి విపులీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పెనమడి వెంకట కృష్ణా రెడ్డి, హెచ్.వి. రమణారెడ్డి, దుత్తల శివారెడ్డి, గాజులపల్లి శ్రీనివాసులు, పాణ్యం కేశవరెడ్డి, మునగాల పుల్లారెడ్డి, జంగా భాస్కర రెడ్డి, ఎడవల్లి నాగేశ్వరరావు, నాగేశ్, తలారి వెంకట రమణ, చాకలి నాగయ్యతో టీచర్ నరసింహయ్య, అధ్యాపకులు గాయిత్రి, వై. ప్రసాద్, తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్యాపిలి లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్యాపిలి మార్చి 14 సూర్య న్యూస్:** స్థానిక మండల కేంద్రమైన ప్యాపిలి బస్టాండ్ ఆవరణలో జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసేన పార్టీ మండల




అధ్యక్షులు క్రిష్టిపాడు చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం జనసైనికులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్థాపించిన రాజకీయ పార్టీ జనసేన నేటితో 12వ వార్షికోత్సవ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు బాణ సంచాలు పేల్చి, కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. క్రిష్టిపాడు చంద్ర మాట్లాడుతూ పిఠాపురంలో జరగబోయే జనసేన జయకేతనం భారీ బహిరంగ సభలో ఉత్సవం జరుగుతుంది. అక్కడికి విచ్చేస్తున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రతి ఒక్కరు కూడా తమ ఇంటికి జాగ్రత్తగా చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జక్కల చెరువు సురేష్, జక్కల శ్రీను, సుధాకర్, రమేష్, వెంకటరమణ,రంగస్వామి, శేఖర్, ప్రసాద్, కళ్యాణ్ జనసైనికులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మి జయంతి పూజలు

**అమ్మవారికి పట్టుచీర, తామరమాల వితరణ చేసిన సర్పంచ్ శ్రీనివాసులు**


**వేంపల్లి మార్చి 14 సూర్య న్యూస్:** శ్రీ లక్ష్మీ జయంతి పురస్కరించుకుని వేంపల్లెలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలోని శ్రీ లక్ష్మీదేవికి లక్ష్మీ జయంతి పూజ కార్యక్రమాలు నిర్వహించామని



ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణాచార్యుల నేతృత్వంలో ఉదయాన్నే పంచామృతాభిషేకం,శ్రీ సూక్త పారాయణ, అష్టదల పాద పద్మారాధనార్చన, నిదేదాన అనంతరం తామరమాలలతో అలంకరించి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారన్నారు.పౌర్ణమి సందర్భంగా వేద మంత్రోచ్చరణతో శ్రీ సత్యనారాయణ స్వామి సామూహికవ్రతం నిర్వహించామన్నారు.ఇందులో భాగంగా వేంపల్లె మేజర్ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్ ఆలయంలోని లక్ష్మీదేవి అమ్మవారికి కర్ణాటక నుంచి తెప్పించిన రూ.16,000/-లు విలువ చేసే తామరమాలతో,రూ.11,000/-లు విలువ చేసే పట్టుచీరతో అలంకరించారని తెలిపారు. ఆయనకు ఆలయ అర్చకులు అర్చన,ప్రత్యేక దర్శనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో వైభవంగా...
# శ్రీ లక్ష్మీదేవి పుట్టినరోజు వేడుకలు వసంతోత్సవాలు హెూలీ

**గుంతకల్లు మార్చి 14 సూర్య న్యూస్ :** శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు రాకేష్ స్వామి చెన్నకేశవ స్వామి వారి నేతృత్వంలో ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులచే మహా వైభవంగా శ్రీ మహాలక్ష్మి జయంతి పురస్కరించుకుని మహా వైభవంగా శ్రీ చక్ర లక్ష్మియంత్రమునకు ప్రత్యేకంగా మహిళలతో సౌభాగ్య కుంకుమార్చన పూజలు నిర్వహించి స్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులను ప్రాకారోత్సవముగా పల్లకి సేవ నిర్వహించబడినది. అనంతరం ఆనంద ఉత్సవాలతో మహిళలు పిల్లలు పెద్దలు హెూలీ వసంతోత్సవ ఉత్సవాలు మహా ఘనంగా కనుల పండుగగా ఆనందోత్సవాలు జరుపుకోవడం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది. అనంతరం శ్రీ లక్ష్మీ నారాయణ అన్న ప్రసాద వితరణలో అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. అనంతరంపరశురాముడు మాట్లాడుతూ కొలిచేవారికి కొంగుబంగారమై నిలుస్తున్న దేవస్థానంలో పౌర్ణమి శుక్రవారం శ్రీ మహాలక్ష్మి జయంతి రావటం విశేషం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు కుంకుమార్చన సేవలో



ఆనందోత్సవాలతో వసంతోత్సవాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలుపుతూ మహిళలు మా కుటుంబాలకు సౌభాగ్యాన్ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలుగా ఉండాలని మా లక్ష్మీదేవిని ప్రార్థించడం దేవస్థానంలో ఇలాంటి కార్యాలు లక్ష్మీనారాయణ స్వామి దివ్య ఆశీస్సులతో జరుగుతున్నాయని ఇంతటి మహాభాగ్యాన్ని మనకు అందించిన స్వామి అమ్మ వారి పాద సేవలో భక్తులు ప్రజలు ఉండాలన్నారు. భక్తులు మాట్లాడుతూ సంతోషాన్ని



ఆనందాన్ని తెలుపుతూ శ్రీ లక్ష్మీ దేవి జన్మదిన జరుపుకోవడం మేము ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో మాకు ఇంతటి భాగ్యం కలిగినందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్మయి, రామ్ చరణ్ ,తేజ ,సరోజమ్మ, ఈశ్వరి ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు మురారి, శంకర్, ఆలయ నిత్య అన్న ప్రసాద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా జనసేన పార్టీ
# ఆవిర్భావ దినోత్సవం

**పామిడి మార్చి 14 సూర్య న్యూస్** ప్రజా సమస్యలకే నిరంతరం పోరాడేందుకే జనసేన పార్టీ స్థాపించి నేటికీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరం



అడుగుపెడుతున్నందున పామిడి పట్టణంలో ఉన్నటువంటి పోలీస్ కాంప్లెక్స్ దగ్గర భగత్ సింగ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆవిర్భావ దినోత్సవాన్ని వారం అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం జనసేన పార్టీ నాయకులు ఎక్కడ కూడా ఏమాత్రం వినకడుగు వేయకుండా అధికారంలో లేకపోయినా గత 11 సంవత్సరాలు పార్టీ కోసం కొంత ఆస్తులు అమ్ముకొని కేవలం రాష్ట్ర ప్రజల కోసం పనిచేసిన ఏకైక నాయకుడు మన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మాత్రమేనన్నారు ఇప్పటికి కూడా అధికారంలో ఉన్న ఎవరైనా ఉన్నాయంటే అడిగి తెలుసుకుని ఎక్కడ కూడా ఎవరికి ఇబ్బందులు కలిగించకుండా అన్నారు అందుకోసమే కూటమి ప్రభుత్వంలో ఎవరికి ఎక్కడ ఇబ్బందులకు గురి కాకుండా గత 11 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేశారు రాబోయే రోజుల్లో కూడా పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, లాయర్ సతీష్,వేణు ఖాజావలి,జమీర్, కత్రిమల సుబ్బు ,ధనుంజయ పవన్ కళ్యాణ్ అభిమానులు పసుపులేటి సురేష్, చెన్నకేశవ సంపత్,రమేష్, అంగజాల వినోద్, మధు రామాంజనేయులు సూరి,నాగార్జున, అనిల్,శ్యాము, సుమంత్ , కొట్టల సూర్యనారాయణ,నాగన్న, ఉగ్ర నరసింహ,జనసేన పార్టీ నాయకులు, చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ


**శ్రీశైలం(దేవస్థానం),మార్చి 14 సూర్య న్యూస్** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున (ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి



కుంభోత్సవం జరపడం సంప్రదాయం ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు (కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

# అన్నప్రసాద పథకానికి విరాళం

**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 14 సూర్య న్యూస్** అన్నదాన పథకానికి శుక్రవారం రోజున కర్నూలు జిల్లా వాస్తవ్యులు కె. సురేష్ రూ.1,00,116/- లను విరాళంగా సహాయ




కార్యనిర్వహణాధికారి జి.స్వాములుకు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు దాతకు స్వామివారి శేష వస్త్రం, చిత్రపట జ్ఞాపిక, లడ్డు ప్రసాదాలు బహూకరించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకి కనీస వేతనం 21వేలు రూపాయలు ఇవ్వాలి


**అక్రమంగా తొలగించిన వారందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలి**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 14 సూర్య న్యూస్ :**

జిల్లా లోని కంచికచర్ల శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21 వేలు రూపాయలు ఇవ్వాలి అక్రమంగా తొలగించిన, వారినందర్నీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని. గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి. హెచ్ సుబ్బారావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి బి.భూషణం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, గుర్తింపుకార్డు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా, టెండర్ల విషయంలో హైకోర్టుతీర్పులు అమలు మరియు 132,142, 680 జీఓలను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 17 తేదీ విజయవాడలో జరుగుతున్న మహాధర్నాలో పంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదంచేయాలని కోరారు.రాష్ట్రంలోని సుమారు 13500 గ్రామ పంచాయతీలలో మూడుకోట్ల మంది ప్రజలకు 28,000 మంది కార్మికులు సేవలు అందిస్తున్నారని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు కావస్తున్నది. దేశంలోనూ, రాష్ట్రంలోనూ పాలకులైతే మారుతున్నారు, జెండాలు మారుతున్నాయి కానీ పంచాయతీ కార్మికుల జీవితాలలో మాత్రం ఏ మార్పులేదుని అన్నారు. తమప్రాణాలను పణంగా పెట్టి సమాజంలో ఇతరులెవరూ చేయలేని విధులు నిర్వహిస్తున్నారు. ప్రజారోగ్యం, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజలప్రాణాలు కాపాడుతున్నారు. అయినా ఈ కార్మికుల బాగోగుల గురించి ఏపార్టీ ప్రభుత్వం, పట్టించుకోవడంలేదు. పంచాయతీ కార్మికులు పోరాడి సాధించుకున్న జీఓలు దశాబ్దాల తరబడి అమలు కావడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1999 లో సాధించుకున్న జి.ఓ ఎం ఎస్ నెంబర్ 551 లో పంచాయతీ కార్మికులందరికీ గుర్తింపుకార్డు, కనీసవేతనాలు, ఈపిఎఫ్, ఈఎస్ఐ లతో పాటు టెండర్లు ద్వారా కార్మికులతో పనులు చేయించాలని వుంది. అయితే టెండర్లు తప్ప మిగతా ఏఒక్కటీ అమలు చేయలేదు.2019 ఫిబ్రవరి 8వ తేదీ జారీచేసిన జిఓఎంఎస్ నెంబర్ 132 లో గుర్తింపు కార్డు, కనీస వేతనం, పి ఎఫ్. ఈఎస్ఐ ప్రతినెల 5వతేదీలోపు జీతాలచెల్లింపు దహన సంస్కారాలకు 15000/- లు చెల్లింపు, పార్ట్ టైమర్స్కి సం బంధించి జి.ఓ ఎంఎస్ నెంబర్ 142గ్రీన్ల అంబాసిడర్ లకు 2020 జనవరి నుండి నెలకు రూ. 10000/- లు జీతం చెల్లిస్తామంటూ 2019 అక్టోబర్ లో జారీచేసిన జీఓలు ఏఒక్కటీ అమలుకి



నోచుకోలేదు. గతం నుండి విధులు నిర్వహిస్తున్న కార్మికులను టెండర్లు అవసరం లేకుండానే విధుల్లో కొనసాగించాలని 20215 మరియు 2023 లో హైకోర్టు తీర్పునిచ్చింది. పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమీషనర్, అన్ని జిల్లాల కలెక్టర్లు, డిపిఓలను బాధ్యులుగా చేస్తూ హైకోర్టు తీర్పులో స్పష్టంగా పేర్కొన్నది. అయినా నేటికీ హైకోర్టు తీర్పులను అధికారులు బేఖాతరు చేస్తున్నారు.కార్మికులకు గత 8 ఏళ్లుగా ఒక్క పైసా కూడా జీతాలు పెంచలేదు. రాష్ట్రమంతా ఒక్కటే జీతం చెల్లించడం లేదు. రూ.2500/- నుండి 12000/- లు ఇస్తున్నారు. వీరిలాగే పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు మాత్రం రూ. 24500/-లు, 21000/- లు చెల్లిస్తూ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వాలు సవతితల్లి ప్రేమ ఒలకబోస్తున్నాయి. పార్టమర్స్ కు మినిమమ్ టైంస్కేల్ జీతాలు ప్రభుత్వం చెల్లించకుండా పంచాయితీల మీద నెట్టేస్తూ మోసం చేస్తున్నాయి. నామమాత్రపు జీతాలు సైతం ప్రతినెలా ఇవ్వరు. బకాయిజీతాలు అడిగితే పొట్టమీద దెబ్బకొడుతున్నారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర వంటి ఆకర్షణీయ నినాదాలతో హోరెత్తిస్తూ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రచారానికి వందల, వేలకోట్లరూపాయల ప్రజాధనాన్ని మంచినీళ్లలా పాలకులు ఖర్చుచేస్తున్నారు. నిత్యానంద సరుకులధరలు, కరెంట్ చార్జీలు, పెట్రోలు, డీజల్, వంట గ్యాస్ ధరలు విద్యా- వైద్య ఖర్చులు ఇంటికిరాయిలు అనేక రెట్లు పెరిగాయి. ప్రతి నెలజీతాలు రాకపోవడంతో కిరాణా షాపుల్లో అప్పులు తీర్చ లేక అవమానాలు ఎదుర్కొంటున్నారు. తమ బిడ్డలకు మూడుపూటలా కడుపు నిండా తిండి కూడా



పెట్టుకోలేని దుస్థితి లో బతుకుతున్నారు.రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ కష్టాలు తీరతాయని ఇతర కార్మికులతో పాటు గ్రామ పంచాయతీ కార్మికులు కూడా ఆశించారు. గత వైసిపి పాలనలో రాజకీయ కక్ష సాధింపులతో అనేక మందిని అక్రమంగా తొలగించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పాలనలోను వందలాది మంది కార్మికులను అక్రమంగా తొలగించారు. ప్రస్తుతం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి, జీత భత్యాలు పెంచాల్సిన సమయం. గ్రామ పంచాయితీలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మరియు పంచాయతీరాజ్శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారు పదే పదే ప్రకటిస్తున్నారు. కానీ పంచాయతీ కార్మికుల ఊసెత్తడంలేదుని అన్నారు.ఇప్పటికైనా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల కుటుంబాలను దారిద్ర్యం నుండి గట్టెక్కించాలని ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. అందుకోసం మార్చి 17వ తేదీ విజయవాడ ధర్నాచౌక్ లో నిర్వహిస్తున్న మహాధర్నాలో గ్రామ పంచాయతీ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సూర్య



శ్రీరామనవమి నాడు... జిల్లా స్థాయి

# ఎడ్ల బండ్ల పోటీలు

**గోరంట్ల మార్చి 14 సూర్య న్యూస్** మండలంలోని కరావులపల్లి తాండ వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి,శివుని విగ్రహం ,సీతారాముల దేవాలయం వద్ద గత 20



సంవత్సరాలుగా జరుగుతున్న శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని జరిగే ప్రత్యేక వేడుకల్లో భాగంగా జిల్లాస్థాయిలో ఎడ్ల బండ్ల పోటీల కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త సునీత శంకర్ లాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కరావులపల్లి తండాలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో శంకర్ లాల్ నాయక్ తో పాటు గంపల రమణారెడ్డి, పాలే జయరాం నాయక్, రాజేష్ నాయక్,సర్పంచ్ సరోజ నాగే నాయక్, చింత రామచంద్రారెడ్డి, వాసు నాయక్, రవి నాయక్, వెంకట శివారెడ్డి, కన్నా రెడ్డి, ముస లి రెడ్డి, ఖాజాపురం నారాయణస్వామి, చింతా భాస్కర్ రెడ్డి, టీచర్ శివయ్య తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సునీత శంకర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ 6 న జరగబోవు ఎడ్లబండ్ల పోటీల కార్యక్రమాలకు శ్రీరామనవమి వేడుకలకు పెద్ద ఎత్తున భక్తాదులు ప్రజలు ఎడ్లబండ్ల పోటీదారులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా 70 వేలు, మూడవ బహుమతిగా 50 వేలు నాలుగవ బహుమతిగా 40 వేలు ప్రోత్సాహకరంగా అందజేయనున్నట్లు తెలిపారు,2 వేల రూపాయలు ఎంట్రీ ఫీజు 5 వ తేదీ లోపు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగినాయన చెరువు సర్పంచ్ ఆంజనేయులు, శంకర్ రెడ్డి, శంకర్ నాయక్, గంగాధర్ నాయక్, బూచేపల్లి నాగభూషణ, గోవింద్ రెడ్డి, పెడబల్లి శ్రీనివాస్ నాయక్,మల్లికార్జున,విశ్వనాథ నాయక్, లాయర్ సత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల బిగింపు...

# ఉపసంహరించుకోవాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య**

**చింతలపూడి మార్చి 14 సూర్య న్యూస్ :** స్మార్ట్ మీటర్ల వలన భవిష్యత్తులో ప్రజలపై మోయలేని భారం పడుతుందని స్మార్ట్ మీటర్ల బిగింపు విధానాన్ని ఉపసంహ



రించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మనవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయంలో చింతలపూడి మండల సమితి సమావేశం దొంత కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదే విధానాన్ని అనుసరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తుందని అంటే కార్పొరేట్ కంపెనీలకు కూటమి ప్రభుత్వం లొంగిపోయిందని స్మార్ట్ మీటర్లు ఎక్కడ బిగిస్తే వాటిని పగలగొట్టండి అని చెప్పిన లోకేష్ స్మార్ట్ మీటర్ల పై స్పష్టమైన వైఖరిని తీసుకొని ఈ విధానాన్ని విడనాడాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అర్హులైన పేదలందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలని అదేవిధంగా 2014-2019లో అప్పటి కూటమి ప్రభుత్వం నిర్మించిన టిట్కో గృహాలను పూర్తిచేసి తక్షణం లబ్ధిదారులకు అందజేయాలని అన్నదాత సుఖీభవ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం వాటిపై విధి విధానాలు ఇంకా విడుదల చేయలేదని, తక్షణం విడుదల చేయాలని కౌలు రైతుల సమగ్ర రక్షణ చట్టం చేపట్టాలని,కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని సూపర్ సిక్స్ పథకాలకు ఈ రాష్ట్ర బడ్జెట్లో నిధులు సరైన పద్ధతిలో కేటాయించలేదని, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భగత్ సింగ్ వర్ధంతి మార్చి 23 నుంచి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు దేశ వ్యాప్త ప్రచార ఆందోళనలో భాగంగా ఏలూరు జిల్లాలో జరిగే ప్రచార కార్యక్రమంలో సిపిఐ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండల సమితి సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి తోర్లపాటి బాబు,మండల కమిటీ సభ్యులు జంగా రామచంద్రారెడ్డి బోడ వజ్రం,ఎస్కె జానీ, గంధం అంజమ్మ ఎస్.కె మస్తాన్ మం.నాగేశ్వరావు, ఏఐవైఎఫ్ జిల్లా కోకన్వీనర్ తొర్ల పాటిరాజు,ఎర్రగుంటపల్లి శాఖ కార్యదర్శి ముల్లంగి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధితోనే పేదరిక నిర్మూలన సాధ్యం

**జగ్గయ్యపేట మార్చి14 సూర్య న్యూస్ :** మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఆర్థికంగా వారి కాళ్ల మీద వారు నిలబడినప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమతుంది.



అన్నిరంగాల్లో మహిళలు సాధికారిత సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని జగ్గయ్యపేట మండల పంచాయతీ ఛాంపియన్స్ అన్నారు. జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో శుక్రవారం పంచాయతీ ఛాంపియన్స్ డ్వాక్రా మహిళలతో, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సమైక్య అధ్యక్షురాలు గద్దె రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా మహిళలను ఏడాదిలో ఒక లక్ష 75 వేల మందిని ఎంటర్ ప్రెన్యూర్ గా తయారు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని ఎంపికేశినేని శివనాథ్ ఏ విధంగా ఎన్టీఆర్ జిల్లాలో ముందుతీసుకువెళుతున్నారనే అంశాన్ని తెలియజేశారు.స్వయం ఉపాధి రంగంలో త్వరగా అభివృద్ధి చెందాలంటే ఏ యూనిట్స్ పెట్టుకుంటే లాభంగా వుంటుందో తెలియజేశారు.అలాగే సూర్య ఘర్ పథకం వల్ల ఎంత లబ్ధి చేకూరుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామపార్టీ సీనియర్ నాయకులు దర్శి నరసింహారావు, పసుపులేటి శ్రీనివాసరావు, బుక్ కీపర్ గుడారు నాగార్జున, పంచాయతీ ఛాంపియన్స్ సతీష్ నాయక్,షేక్ నాగుల్,క్రాంతి కుమార్, తీగల రాజేష్, కొరివి సైదులు,పిల్లి చిట్టిబాబు, దోరేపల్లి బాలగోపి, పేరం రమేష్ లతో పాటు డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధితోనే పేదరిక నిర్మూలన సాధ్యం

## తిరుమలగిరి గ్రామ ప్రజలతో పంచాయతీ ఛాంపియన్స్ సమావేశం

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 14 సూర్య న్యూస్ :**

జగ్గ య్యపేట మండలం మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఆర్థికంగా వారి కాళ్ల మీద వారు నిలబడినప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమతుంది. అన్నిరంగాల్లో మహిళలు సాధికారిత సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని రూరల్ మండల పంచాయతీ ఛాంపియన్స్ అన్నారు. జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో శుక్రవారం పంచాయతీ ఛాంపియన్స్ డ్వాక్రా మహిళలతో, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సమైక్య అధ్యక్షురాలు గద్దె రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో డ్వాక్రా మహిళలను ఏడాదిలో ఒక లక్ష 75 వేల మందిని ఎంటర్ ప్రెన్యూర్ గా తయారు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని ఎంపికేశినేని శివనాథ్ ఏ విధంగా ఎన్టీఆర్ జిల్లాలో ముందుతీసుకువెళుతున్నారనే అంశాన్ని తెలియజెప్పారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ. 4 వేల కోట్లు, స్త్రీ నిధి ద్వారా 1000 కోట్లు రూపాయలు బడ్జెట్ లో కేటాయించటం శుభపరిణామన్నారు. మహిళలను





ఎంటర్ ప్రెన్యూర్స్ గా ప్రోత్సహించేందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) చేస్తున్న కృషి తెలియపర్చారు.అనంతరం పంచాయతీ ఛాంపియన్స్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు గురించి వివరించారు. స్వయం ఉపాది రంగాల్లో ముఖ్యంగా మహిళలకు వున్నఆర్థిక అవకాశాలు గురించి వివరించారు. స్వయం ఉపాధి రంగంలో త్వరగా అభివృద్ది చెందాలంటే ఏ యూనిట్స్ పెట్టుకుంటే లాభంగా వుంటుందో తెలియజేశారు. అలాగే సూర్య ఘర్ పథకం వల్ల ఎంత లబ్ధి చేకూరుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామపార్టీ సీనియర్ నాయకులు దర్శి నరసింహారావు, పసుపులేటి శ్రీనివాసరావు, బుక్ కీపర్ గుడారు నాగార్జున, పంచాయతీ ఛాంపియన్స్ బి.సతీష్ నాయక్, షేక్ నాగుల్, కె.క్రాంతి కుమార్, తీగల రాజేష్, కొరివి సైదులు, పిల్లి చిట్టిబాబు, దోరేపల్లి బాలగోపి, పేరం రమేష్ లతో పాటు డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వెంకన్నసామికి పంచలోహ సుదర్శన చక్రం సమర్పణ

**జగ్గయ్యపేట మార్చి14 సూర్య న్యూస్ :** తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి శ్రీ స్వామివారి చక్రతీర్థం మరియు బ్రహ్మోత్సవాల





పూజలు నిమిత్తం జగ్గయ్యపేట మండలం పోచంపల్లి గ్రామవాస్తవ్యులు మహంకాళి నరసింహరావు కుటుంబం సభ్యులు శ్రీస్వామి వారికి 18 కేజీల పంచలోహ సుదర్శన చక్రం శుక్రవారం స్వామి వారికి సమర్పించారు.వారికి ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసారు..ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి ప్రసాద్, చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్రము, సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం సర్వారం గ్రామ వాస్తవ్యులు మైలా నాగేశ్వరరావు శిరీష దంపతులు వెంకటేశ్వరస్వామి వారి నిత్య అన్నదానానికి 25,116 రూపాయలు విరాళంగా అందజేశారు.

## గోరంట్లలో ఘనంగా జనసేన పార్టీ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గోరంట్ల మార్చి 14 సూర్య న్యూస్** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను




పురస్కరించుకొని గోరంట్ల మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్, నియోజకవర్గ నాయకులు గొల్ల అనిల్ కుమార్ యాదవ్, వీర మహిళ కావేరి, గుంటిపల్లి నాగేష్ తదితరుల నేతృత్వంలో పార్టీ ఆవిర్భావ సంబరాలు అంగరంగ వైభవంగానిర్వహించారు.ఈ సందర్భంగా గోరంట్ల పట్టణ బస్టాండ్ వద్ద నుంచి ప్రధాన వీధుల్లో ద్విచక్ర వాహనాలకు పార్టీ జెండాలు కట్టుకొని భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, జనసేన జిందాబాద్, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో జన సైన్యం మార్మోగించారు. అనంతరం బస్టాండ్ వద్ద జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా తయారు చేయించిన కేకను కట్ చేసి పలువురుకు పంచి పెడుతూ డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలులతో సంబరాలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే మాకు ఒక పండుగ రోజు అని పార్టీ అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ నాయకత్వం కోసం రాజీలేని పోరాటం చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్రవ్యాప్తంగా మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం జనసేన ఆవిర్భవించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో కమ్మవారిపల్లి రాఘవ, నాగేంద్ర, రామాంజి, రమేష్, శ్రీనివాసులు, కమ్మలవాండ్ల డ్లపల్లి నరేష్, బాబా, గంగరాజు, మహేష్, కావేరి ,మంజు నాథ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ ను

# రక్షించిన పురం పోలీసులు


**హిందూపురం మార్చి 14సూర్య న్యూస్:** వెస్ట్ బెంగాల్ ప్రాంతానికి చెందిన ఓ మతిస్థిమితం లేని మహిళ ను హిందూపురం పోలీసులు కాపాడి ఆమె భర్త చెంతకు చేర్చిన వైనం చోటు



చేసుకుంది.పోలీస్ లు తెలిపిన వివరాల మేరకువెస్ట్ బెంగాల్ ప్రాంతానికి చెందిన పూజిత మతి స్థిమితం లేక ఇంటి నుండి వచ్చి భువనేశ్వర్ ట్రైన్ ఎక్కి బెంగళూరు వైపు వచ్చింది. అయితే ట్రైన్ కంపార్ట్మెంట్లో పక్కనే ఉన్న బెంగళూరుకు చెందిన వారి సెల్ ఫోన్ తీసుకొని వారి బంధువులతో ఫోన్లో మాట్లాడారు. అయితే పూజిత హిందూపూర్ రైల్వే స్టేషన్ లో దిగి వెళ్లిపోయినదని , పూజిత భర్తకు ఫోన్ లో తెలపగా, వెంటనే పూజిత భర్త సుమన్ రాయ్ వెస్ట్ బెంగాల్ ఎస్పీ గారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వెస్ట్ బెంగాల్ ఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న కు ఫోన్ ద్వారా సమాచారాన్ని చేరవేశారు. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ , వెంటనే పోలీసులు బృందాలని రంగం లోకి దింపారు డిఎస్పీ కె.వి మహేష్ నేతృత్వంలో వెంటనే రంగంలోకి దిగిన టూ టౌన్, సిఐ కరీం,వన్ టౌన్ ఎస్ఐ శ్రీధర్ తన సిబ్బందితో మహిళను ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హిందూపూర్ రైల్వే ట్రాక్ సమీపంలో ఓ మహిళ ఉన్నట్లు అక్కడ కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చారు వెంటనే ఆ ప్రాంతానికి పోలీసులు చేరుకొని మహిళను సురక్షితంగా కాపాడి వెంటనే పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని భర్త సుమన్ రాయికి ఫోన్ ద్వారా తెలియజేశా వెస్ట్ బెంగాల్ నుండి హుటాహుటిన పోలీస్ స్టేషన్ వచ్చిన భర్త సుమన్ రాయ్ కి ఆమేను అప్పగించారు. జిల్లా ఎస్పీ శ్రీమతి వీ రత్న ఐపీఎస్ తీసుకున్న చొరవతో హిందూపురం టూ టౌన్ సిఐ కరీం, ఎస్ఐ శ్రీధర్ ,పోలీస్ సిబ్బంది తమ భార్యని ప్రాణాలతో సురక్షితంగా అప్పజెప్పినందుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళను సురక్షితంగా కాపాడి కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన హిందూపురం పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ఆళ్లగడ్డ మార్చి 14 సూర్య న్యూస్:** జనసేన పార్టీ నాయకులు ఇరిగేలా రాంపుల్లారెడ్డి సోదరులు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఆళ్లగడ్డలోని జనసేన పార్టీ ఆఫీస్ నందు 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి పోరాట పటిమ చేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ శుక్రవారం నాడు పిఠాపురంలో జరగబోయే జనసేన జయకేతనం భారీ బహిరంగ సభలో తొలిసారి ఉత్సవం జరుగుతుంది.ఈ సభకు మహా కుంభమేళా రీతిలో అక్కడికి విచ్చేస్తున్న నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరికీ కృతజ్ఞతలు సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరు తమ ఇంటికి జాగ్రత్తగా చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా మైనారిటీ మాబు హుస్సేన్ సిరివెళ్ల మండల నాయకులు ఉయ్యాలవాడ మండల నాయకులు దూదేకుల బాబు రుద్రవరం నాయకులు డేవిడ్ ఆళ్లగడ్డ టౌన్ నాయకులు రంగస్వామి, నాగేంద్ర, హుస్సేన్, డాలు రత్నమయ్య, దూదేకుల గుర్రప్ప, మరియు ఇరిగేలా బ్రదర్స్ జనసేన పార్టీ అభిమానులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# యాణిమేటర్లు 3 సంవత్సరాలు కాలపరిమితి సర్కిలర్ రద్దు చెయ్యాలి

**కుక్కునూరు మార్చి 14 సూర్య న్యూస్** యాణిమేటర్లుపై పని భారం తగ్గించి,అధికారుల వేధింపులు ఆపాలని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాని డిమాం చేశారు. శుక్రవారం నాడు స్థానిక సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయంలో యాణిమేటర్లు సమావేశం దాసరి సౌజన్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాయికిరణ్ పాల్గొని మాట్లాడుతూ... గ్రామీణ పేదరికం నిర్ములన కోసం చాలి,చాలని గౌరవ వేతనాలతో ఇబ్బందులు పడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యాణిమేటర్లు రోజుకు రోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలకు, వస్తున్న జీతాలు సరిపోక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. గత ప్రభుత్వంలో యాణిమేటర్లు సమస్యలుపై విజయవాడ ధర్నా చౌక్ లో 36 గంటలు దీక్షలు చేస్తున్న సందర్భంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య శిబిరం వద్దకు వచ్చి టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాలపరిమితి సర్కిలర్ రద్దు చేస్తామని చంద్రబాబు మాటగా చెప్పమని చెప్పారు, ఎన్నికలు ఐపోయినాయి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి




వచ్చింది, 9 నెలలు అవుతుంది, వేతనాలు పెంచమంటే డబ్బులు లేవంటున్నారు, కానీ కాలపరిమితి సర్కిలర్ రద్దు చేయడానికి ఏ డబ్బులు అవసరం లేదు, పేపర్ మీద సంతకం పెడితే చాలు కానీ ఈ పని కూడ ప్రభుత్వం చేయడం లేదని విమర్శించారు. యాణిమేటర్ ప్రభుత్వ ఉద్యోగి కాదు, ప్రభుత్వం నియమించలేదు, కానీ కాలపరిమితి పేరుతో మాత్రం తొలగించాలని చూడటం దుర్మార్గం, ఉద్యోగం ఇవ్వకుండా, ఉద్యోగం ఎలా తొలిగిస్తారు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యాణిమేటర్లు కాలపరిమితి సర్కిలర్ రద్దు చేసి, ప్రతి ఒక్క యాణిమేటర్ కి గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, డ్వాక్రా మహిళలు దగ్గర వసూలు చేసిన 1000 రూపాయలు తిరిగి పొదుపు మహిళలకు తిరిగి ఇవ్వాలని,సెల్ ఫోన్ లు ఇవ్వాలని, కొత్త సిమ్ కార్డులు ఇచ్చి రిచార్జి చేయించాలని డిమాండ్లను పరిష్కరించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యాణిమేటర్లు యూనియన్ అధ్యక్షులు కుర్ర గ్రెసి,మెడవరపు రమాదేవి యాణిమేటర్లు కుక్కునూరు స్రవంతి, అనురాధ ,మాధవి,రామల్ల అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**జగ్గయ్యపేట మార్చి14 సూర్య న్యూస్ :** స్థానిక సెయింట్ ఆన్స్ హాస్పిటల్ (అమెరికా ఆసుపత్రి) ఆధ్వర్యంలో షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి డాక్టర్స్ ద్వారా నర్సుల ద్వారా ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్సీఎం చర్చి ఫాదర్ జయరాజు పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ హాస్పటల్ సిస్టర్స్ సుగంది సిస్టర్ మాట్లాడుతూ జగ్గయ్యపేట సెయింట్ ఆన్స్ హాస్పిటల్ నందు నెలలో మొదటి గురువారం ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. షేర్ మహమ్మద్ పేటలో సుమారు 200 పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ లక్ష రూపాయల మందులు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. షేర్ మహమ్మద్ పేట గ్రామం తరపున ఆర్.సి.యం చర్చి పెద్దలు సిస్టర్ సుగంధిని,డాక్టర్ అక్సాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టాప్ మరియు ఆర్ సి యం చర్చి సంఘ పెద్దలు దర్శనాల కమలేష్, అన్నెపాగ సురేష్,కొండ రవికుమార్, అన్నెపాగ కిషోర్ బాబు, అన్నేపాగ పవన్ కార్తీక్, మరియమ్మ, అన్నెపాగ కిరణ్ బాబు, దేబోరా, కుమారి తదితరులు పాల్గొన్నారు.



### స్థానిక సమస్యల పరిష్కారానికై గ్రామీణ ప్రాంతాల్లో

# ప్రజా చైతన్య యాత్ర -సిపియం


**దేవనకొండ మార్చి 14సూర్య న్యూస్ :** రాష్ట్రంలో గత పది సంవత్సరాలు నుండి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన నేపథ్యంలో ఆకాశాన్నంటిన ధరలు, పెరుగుతున్న విద్యుత్ భారాలు, ఉపాధి అవకాశాలు తగ్గి ఆదాయాలు తగ్గిపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు అగమ్య గోచరంగా మారాయని గ్రామీణ ప్రాంతాల్లో అద్వానమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, సిసి రోడ్లు లేవని, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని,అవకాశలు ఉన్న సాగునీటి సమస్యలను పరిష్కరించడంలో పాలక పక్షాలు విఫలమయ్యావని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ, బి వీరశేఖర్ లు విమర్శించారు. శుక్రవారం నాడు మండలంలో ప్రజా చైతన్య యాత్రను కుంకునూరు గ్రామంలో ప్రారంబించారు సిపిఎం నాయకులు కె.వి నారాయణ బి విర శేఖర్ లు ప్రజలతో మాట్లాడారు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర న చేపట్టిందని. ఈ యాత్రలో ప్రజలు పాల్గొని తమ సమస్యలు తెలియజేయాలని వారు కోరారు. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలోనైనా తమ సమస్యలు పరిష్కారం అవుతాయని, బడ్జెట్లో రాయితీలు ఏమైనా ప్రకటిస్తారని 9 నెలలుగా ఆశతో ఎదురుచూసిన ప్రజలకు నిరాశ ఎదురయిందని ఈ ప్రభుత్వానికి కూడా మాటలకు చేతలకు పొంతన లేదని విద్యుత్ ఛార్జీలు ఒక రూపాయి పెంచనని చెప్పిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల నుండే విద్యుత్ భారాలు వేయడం మొదలుపెట్టారని పేర్కొన్నారు ఇప్పటికీ 16 వేల కోట్లు విద్యుత్ భారాలను ప్రజలపై వేశారని. స్మార్ట్ మీటర్లు పగలగొట్టండన్న చంద్రబాబు గుట్టుచప్పుడు కాకుండా స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని. సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన మహిళలకు ఉచిత బస్సు, నెలకు 1500 రూపాయలు, చదువుకున్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రస్తావన బడ్జెట్లో కనబడలేదని ఢిల్లీ లో కూటమి ప్రభుత్వమని పోయినపుడల్లా బిజెపి నాయకులను ప్రసన్నం చేసుకోవడం ఎలా అనే తపన తప్పా రాష్ట్ర అభివృద్ధి కొరకు, విభజన హామీల్లో ప్రకటించిన ప్రకారం నిధులు రాబట్టుకోవడంలో శ్రద్ధ కనబరచడంలేదని విమర్శించారు. హంద్రీ నీవా పెండింగ్ పనుల పూర్తి , పంట కాలువ నిర్మాణం ,గుండ్లకొండ దగ్గర స్లూయిస్ ఏర్పాట్ పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు విమర్శించారు సాగు, తాగునీరు మౌలిక సదుపాయాల పై ప్రభుత్వాల తీవ్ర నిర్లక్ష్య వైఖరి కనబరుస్తున్నాయని ఈ నేపథ్యంలో ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలపై ఈ నెల 28వ తేదీన మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు యం.అశోక్ స్థానిక నాయకులు కే. శ్రీనివాసులు, సింహాద్రి ,వెంకటేశ్వర్లు, వీరేంద్ర, సూర్యచంద్ర తోపాటు గ్రామ ప్రజానీకం పాల్గొన్నారు.



### పాఠశాల భవనాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం మార్చి 14 సూర్య న్యూస్ :** మండలం లో మెర్లపాలెం శివారు వాసంశెట్టివారిపాలెంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 24 లక్షల రూపాయలతో నిర్మించిన అదనపు గదుల నిర్మాణాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పాఠశాల భవన నిర్మా ణానికి అవసరమైన నిధులను గ్రామస్థులు సేకరించి పనులు పూర్తి చేసి పాఠశాలను సిద్ధం చేసిన వారిని అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా గ్రామస్తులు ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉంద న్నారు. పాఠశాలకు అవసరమైన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడంతో పాటు త్వరిగతిన పనులు పూర్తి చేస్తామని సత్యానందరావు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరల రాము, కె వి సత్యనారాయణ రెడ్డీ, ముదునూరి వెంకటరాజు,(గబ్బర్ సింగ్ ), గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, ,మలవరపు నాగరాజు, ఎంపీడీవో వెంకట రామన్, ఎంఈఓ వరప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# యూరియా కలిపినా నీళ్ల తాగి గొర్రలు మృతి

**రాయదుర్గం మర్చి 14 సూర్య న్యూస్** మండల పరిధిలో శుక్రవారం ఉదయం సుమారు 11:30 గంటలకు కదరంపల్లి గ్రామం నందు 20 సన్న జీవాలు యూరియా కలిపి నీళ్లు తాగినవి అని సమాచారం అందగానే పశువైద్య సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే 8 గొర్రెలు రెండు మేకలు మృతి చెందినవి మిగిలిన వాటికి చికిత్స చేయడం వలన ప్రాణాపాయం తప్పింది మృతి చెందిన వాటిలో గోవిందు వి 4, నాగరాజు కి చెందిన రెండు గొర్రెలు ఒక మేక, రామన్నవి రెండు గొర్రెలు ఒక మేక మొత్తం 10 జీవాలు మృతి చెందడం వలన సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లింది పశు వైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి గొర్ల కాపరులకు పశు బీమా పథకం గురించి వివరించి జీవాలకు ఇన్సూరెన్స్ చేపించాలని తద్వారా నష్టపోకుండా ఉండవచ్చని గొర్ల కాపరులకు సూచించారు. పశువైద్య సిబ్బంది ఏ హెచ్ ఏ లు మేఘన, రాఘవేంద్ర, దయానంద తదితరులు పాల్గొన్నారు



### ఎన్ డి ఏ ప్రభుత్వం ను కార్మికుల ఉద్యోగలను కాపాడమని

# విజ్ఞప్తి చేసిన జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి

**గన్నవరం మార్చి14 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని ముస్తాబాద గ్రామంలో నాలుగు సంవత్సరాలనుండి రిలాయన్ ట్రెండ్స్ కంపినిలో సుమారు 250 కాంట్రాక్ట్ ఉద్యోగులను ఏ నోటీసు లేకుండా తీసి వేస్తున్నా వారిని యన్ డి ఏ ప్రభుత్వంకు చిత్తసుద్ది ఉంటే కొత్త ఉద్యోగాలు దేవుడు ఎరుక విరికి ఉద్యోగ భద్రత కలించండి అని గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఈలిజ రాణి విజ్ఞప్తి చేసారు ఆమే జిల్లా కలెక్టర్ కి లేఖ వ్రాసినట్లు చెపుతు సదరు కంపినిలో నాలుగు సంవత్సరాలనుండి వారు పని చేస్తున్నట్లు తెలిపారు. అప్పటినుండి ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేసుకుం టున్నారు వీరికి రు 13000/లు జీతం అని చెప్పి ఉద్యోగంలో తీసుకున్నారు. కాని రు 2000/లు పీ యఫ్ క్రింద కటింగ్ చేస్తుంన్నారు. అయిన జీవనాదరంగా ఉంటుందని ఉద్యోగం చేస్తున్నాం అని తెలిపారు. వీరు ఈ కంపిని కి చుట్టూ ప్రక్కల గ్రామాలు అయిన ముస్తాబాద సూరంపల్లి ఆడవినెక్కలం, పురుషోత్తపట్నం, నున్నా, సింగునగర్, రామవర్పాడు, తదితర గ్రామాలు నుండి మరియు మైలవరం, వెలగలేరు,లాంటి దూరప్రాంత తలనుండి ప్రతి రోజు షిఫ్ట్ వారిగా డ్యూటీలు చేస్తూన్నారు. వీరిలో కొందరు హాస్టల్ లో ఉంటున్నారు. వీరిని నాలుగు రోజుల క్రితం ఏ నోటీసులు ఇవ్వకుండా మీకు ఈ రోజు నుండి పని లేదు అని కంపినికి తాళాలు వేశారు. కంపినిలో ఉన్నా సరుకులు అన్ని బయటకు పంపుతున్నారు. గొడవునులకు సరుకులు రావటం లేదు ఎందుకు అని అడిగితే వారు సరి అయినా సమాధానం చెప్పటం లేదు అని చెప్పారన్నారు. పైగా ఈ నేల 20 వ తేదీన హైదరాబాద్ నుండి యాజమాన్యం వస్తారు మీకు అపుడవిట్ విస్తామని దీనికి లేబర్ కాంట్రాక్టర్లు అయినా %ఙ దూదీ% వారు యేసంగతి చెపుతామని చెప్పినట్లు కార్మికులు నాతో చెప్పారు. ఒకప్రక్క రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలుకల్పిస్తామని యన్ డి ఏ ప్రభుత్వం చెపుతున్నారు. మరో ప్రక్క ఇక్కడ ఉన్న ఉద్యోగాలు తీసి వేస్తున్నారు. ఇప్పటి వరకు లేబర్ ఆఫిసు నుండి కూడా ఏఅధికారి రాలేదని కార్మికులు నాకుతెలిపారన్నారు. కార్మికులు అత్యధిక్కులు దళితులు, గిరిజనులు, మైనారిటీ,వెనుకబడిన సామాజిక వర్గాల నుండి వచ్చిన వారు ఉన్నారు అని అన్నారు. సదరు కార్మికులును ప్రతి రోజు డ్యూటీకి తీసుకు వెళ్లే రవాణా చేస్తున్నా ఆటో డ్రాయవర్లు హాస్టల్ నిర్వాకులుకు వారు ఆదాయం తగ్గి రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని అంటూ జిల్లాకలెక్టర్ ని జోక్యం చేసుకొని సదరు సమస్యను పరిష్కరించి కార్మికులందరికి జీవన భృతి కల్పిస్తారై ఆశిస్తూన్నానుఅని ఆమే అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రవీణ్,ఐశ్వర్య, సుమలత, కిషోర్, మౌనిక, ప్రసాద్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



### రజక మహిళలను ఆర్థికంగా

# అభివృద్ధి చెందాలి

**:ఏపీ రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి.**

**నంద్యాల మార్చి14 సూర్య న్యూస్** రజక మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని ఏపీ రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి అన్నారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక ఆధ్వర్యంలో పలు రజక సంఘాల నాయకులు కలిసికట్టుగా రజకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండు వేల మంది రజకులతో సంజీవనగర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రజక మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా కుట్టుమిషన్లను ఏర్పాటున్చేసి శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం దోబిగాట్లకు ఐదు లక్షల మాత్రమే ఇచ్చేదని కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పది లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. నంద్యాలలో మాడ్రన్ దోబిగాట్ల ను ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మున్సిపాలిటీల లోని షాపింగ్ కాంప్లెక్స్ లలో దోబిల కోసం స్టీమ్ ఐరన్ చేసుకునేందుకు ప్రస్తుతం 150 యూనిట్లు మాత్రమే ఉచితంగా ఇచ్చేవారని కానీ కూటమి ప్రభుత్వంలో 250యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. రజకుల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని కూటమి ప్రభుత్వం లో రజకవృత్తిదారుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రజకులు ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. రజక కుటుంబాలకు దోబి ఘాట్లు ఏర్పాటు చేసేందుకు అధికారులతో చర్చిస్తున్నారు. రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని పోతామన్నారు. నంద్యాల జిల్లా రజక ఐక్యవేదిక అధ్యక్షులుగా సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రజకుల అభివృద్ధికి కృషి చేస్తానని, రజకుల వృత్తిదారుల సమస్యలను పరిష్కారానికి ఐకమత్యంగా ఉండి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీరాములు ,నందవరం శ్రీనివాసులు, వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ నాగరాజు , ట్రెజరర్ లు రామకృష్ణ ,సిమెంట్ మద్దిలేటి , సీడ్స్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



# హెూలీ సంబరాల వేడుకలు

**మిర్యాలగూడ టౌన్ మార్చి 14 సూర్య న్యూస్ :** పట్టణంలోని 9వ వార్డు ప్రకాష్ నగర్ లో ఘనంగా హెూలీ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలు,పెద్దలు, యువకులు, ప్రతి ఒక్కరు హెూలీ సంబరాల్లో రంగులు చల్లుకున్నారు. ఈ సందర్భంగా కాల నీవాసులు మాట్లాడుతూ వసంతోత్సవం అనేది చెడు మీద నుంచి సాధించిన విజయానికి గాను అలాగే ఉత్సాహంతో రాబోయే సంవత్సరం అంతా అందరికీ మంచి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు,చిన్నపిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఔదార్యం

**రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ కిట్ల పంపిణి అభినందనీయం**

**యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి : హమీద్ షేక్**

**మిర్యాలగూడ మార్చి 14సూర్య న్యూస్ :** రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఔదార్యం ప్రశంసనీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు హమీద్ షేక్ చేతుల మీదుగా రైస్ మిల్లర్లు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు. సర్వమత సమానత్వాన్నీ, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు తమ వంతుగా సాయమందిస్తున్నారని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ఆదుకున్నారని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో సహృద్భావంతో, సేవానిరతితో అనేక మంది యువతలో ఆర్యవైశ్యులు స్ఫూర్తి నింపారని అన్నారు. తాజాగా, పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారని చెప్పారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పాలకమండలి తరపున హమీద్ షేక్ ముస్లిం సోదరసోదరీమణులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. భక్తి శ్రద్ధలతో ప్రతీ ఒక్కరూ నెలరోజుల పాటు రంజాన్ ఉపవాస దీక్షలను చేపట్టాలని, ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్థించాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు. రంజాన్ కిట్ల పంపిణీ అనంతరం రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, సెక్రటరీ బాబీ, రంగా లింగయ్య, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ లకు హార్థిక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జానీపాషా, షబ్బీర్, సాజిద్, ఫిరోజ్, జున్ను, తదితరులు పాల్గొన్నారు.





### పౌర్ణమి సందర్భంగా టిడిపి బీసీ నాయకులు

# చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు మార్చి 14 సూర్య న్యూస్ :** పౌర్ణమి సందర్భంగా శుక్రవారం స్థానిక మైదుకూరు రోడ్డులోని టూ టౌన్ బైపాస్ లోని శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మ తల్లి చెట్టు వద్ద టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు స్వీటు కేసరి. లెమన్ రైస్. వంకాయ కూర. వైట్ రైస్. ఆకుకూర పప్పు. పెరుగన్నం. పచ్చికారం. దాదాపుగా 300 మందికి మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు ఆయన అందజేశారు.



# విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటు ప్రైవేటీకరణ ఆపాలి : సిఐటీయు


**ధర్మవరం మార్చి 14 సూర్య న్యూస్** పట్టణం లో విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని పెండింగ్ లో ఉన్న కార్మిక వేతనాలు వెంటనే చెల్లించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన తెలిపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. కి సిఐటియు ఆధ్వర్యంలోవినతిపత్రం ఇవ్వడం జరిగినది.. ఈ సందర్భంగా శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ దిల్షాద్, సిఐటియు మండల కన్వీనర్ జె వి రమణ, సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష ,కో కన్వీనర్స్ టి.అయుబ్ ఖాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమకు సంబంధించిన కాంట్రాక్టర్స్ అప్పులను తీర్చడానికి మాత్రమే బడ్జెట్ ని కేటాయించడం జరిగినదని, పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల వేతనాలకు సంబంధించిన బకాయిలను చెల్లించడం కోసం గాని, పరిశ్రమకు అవసరమైన ఇనుము ముడి సరుకు కొనడానికి గాని, ఉపయోగించరాదని సాక్షాత్ కేంద్రమంత్రి, సహాయ మంత్రులు ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉన్నదని ,పరిశ్రమకు సంబంధించిన ఉత్పత్తులు పెంచడానికి సొంతంగా గనులు ఉండాలని సొంతంగా గనులు లేకపోవడంతో ముడి సరుకు ఒక టన్ను కేవలం ఒక వెయ్యి రూపాయల లోపు లభించే ముడి సరుకు, సొంత గనులు లేకపోవడంతో ఒకటన్న ముడి సరుకు 6000 నుంచి 8000 వరకు విశాఖ ఉక్కు పరిశ్రమ పైన భారంగా మారినదని, ఆర్సి లాల్ విట్టల్ కు పరిశ్రమ ఏర్పడకనే సొంత గనులు కావాలని ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి కోరడం చూస్తే ప్రైవేటీకరణకు వారు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో తెలుస్తున్నదని, ప్రభుత్వ పరిశ్రమను కాపాడడం కోసం చర్యలు చేపట్టకుండా వీలైనంత త్వరగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి అనేక రకాల ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ పెండింగ్లో ఉన్న కార్మిక వేతనాలు వెంటనే చెల్లించాలని, ముడి సరుకు కొనడానికి కావలసిన బడ్జెట్ను కేటాయించి విశాఖ ఉక్కు పరిశ్రమ కాపాడాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగినది ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ సంస్థలు కాపాడే విధంగా వారికి బుద్ధి ప్రసాదించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ ఎస్ హైదర్ వలీ, ముకుంద, కేశవ, ఈశ్వరయ్య, అంగన్వాడి వర్కర్స్ దీన ,పోతక్క, సునీత, పాఠశాల ఆయాలు చౌడమ్మ, జయమ్మ ,ఐ లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.





## కాశీ పాదయాత్ర పూర్తి చేసిన
# ఎంవీ శేషయ్యకు ఘన సన్మానం

**పులివెందుల మార్చి 14 సూర్య న్యూస్ :** పులివెందుల పట్టణం నుంచి కాశీకి సుమారు 1635 కిలోమీటర్లు మహాపాదయాత్రగా నడిచి వెళ్లి స్వామివారి దర్శనం చేసుకొని



స్వగ్రామానికి చేరుకున్న తొండూరు మండలం మదూరుకు చెందిన వెంకట శేషయ్యను శుక్రవారం ఉదయం గీతా మందిరం నందు శ్రీ రంగనాథ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, సీఈఓ అల్లం రంగనాయకులు, ఎస్టీయూ సంఘ రాష్ట్ర ఉపాధ్యాయ నేత అంగడి నాగేంద్ర, శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమ చైర్మన్ రామ్మోహన్, మున్సిపల్ ఆఫీస్ సీనియర్ అకౌంటెంట్ రాఘవేంద్రారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఓం ప్రకాష్ , జర్నలిస్టు మల్లికార్జున తదితరులు ఘనంగా సన్మానించారు. భగవద్గీత భక్త సమాజం ఆధ్వర్యంలో గీత మందిరం ప్రముఖులు తేరా పుల్లారెడ్డి, చిన్న ఆంజనేయులు, రాఘవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ప్రభావతమ్మ, అమరావతమ్మ మరియు గీత మందిర్ భాగవత భక్త సమాజం బృందం కూడా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేత అంగడి నాగేంద్రలు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పాదయాత్రగా 1635 కిలోమీటర్లు 36 రోజులలో నడిచి ఆ కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులు అందుకోవడం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. హిందూ ధర్మ సంరక్షణకు, ప్రపంచ శాంతి కోసం వారు చేపట్టిన పాదయాత్ర దిగ్విజం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సన్మాన గ్రహీత కాశి మహా పాదయాత్ర పూర్తి చేసిన మదూరు వెంకట శేషయ్య మాట్లాడుతూ కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులతో అందరి అభిమానంతో ఆశీస్సులతో ఈ యాత్రను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ యాత్ర చేయడం తన జీవితంలో ఒక మరుపురాని సంఘటన అని ఆయన వెల్లడించారు. ప్రపంచశాంతి కోరుతూ, హిందూ ధర్మ రక్షణ కోసం చేపట్టిన ఈ యాత్రలో తనతోపాటు కసునూరు సాంబశివారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారన్నారు. కాశీ మహా పాదయాత్రకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొవ్వూరు మార్చి 14 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలోని కాపవరంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను జనసైనికులు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు.



ఈ సందర్భంగామెయిన్ రోడ్డు లో ఉన్న జనసేన కార్యాలయంలో జనసేన జండా స్తూపాన్ని ఏర్పాటు చేసి జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలు నీతి, విలువలతో కూడినవని చెప్పారు జనసేన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు అనంతరం జై జనసేన అంటూ నినాదాలు చేశారు.

## గిరిజన మహిళలకు
# హోళీ కానుకగా స్టీల్ గిన్నెలు

**జగ్గయ్యపేట మార్చి14 సూర్య న్యూస్** పట్టణంలోని మణికంఠ స్టీల్ ఎంపోరియం అధినేత, జిల్లా వాసవి సేవా సమితి అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు దంపతులు హోలీ



పండుగ సందర్భంగా గిరిజన మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ మనవడు శ్రీతన్ చేత స్వీట్స్ ,స్టీల్ గిన్నెలు అందచేశారు. గిరిజన మహిళలు సంతోషంగా సంప్రదాయ నృత్యాలు, పాటలు పాడుతూ ఆనందం వ్యక్త పరిచారు. హోలీ పండుగ సందర్భంగా గత 13 సంవత్సరాలుగా స్టీల్ వస్తువులను జగ్గయ్యపేట చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన గిరిజన మహిళలకు హోలీ కానుకగా అందచేస్తున్నట్లు రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాకరపర్తి వెంకట రమేష్ ,జిల్లా ఏపిఎంపిఏ ప్రధాన కార్యదర్శి కళ్యాణపు సూర్య ప్రకాష్ కలిసి స్టీల్ గిన్నెలు పంపిణీని ప్రారంభించారు. బాలా త్రిపురసుందరీ పీఠం వ్యవస్థాపకులు కోసూరి వెంకటేశ్వరరావు (బాబు స్వామి) గురూజీ అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, యన్నాకుల అభిరామ్, మణికంఠ ,ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు పేరూరి నరసింహరావు, సెక్రటరీ పెనుగొండ రామకృష్ణ,ట్రెజరర్ కంభంపాటి రవికుమార్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ చౌట రమేష్, , తదితరులు రాంబాబు కుటుంబ సభ్యుల ఔదార్యాన్ని ప్రశంసించారు.

## అంగరంగ వైభవంగా...
# శ్రీ చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం

**సి.బెలగల్ మార్చి 14 సూర్య న్యూస్** మండలంలోని పోలకల్ గ్రామంలో శ్రీ చెన్న సోమేశ్వర స్వామి జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం హోలీ పండుగ రోజున






ఉదయం ఐదు గంటలకు రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అంగరంగ వైభవంగా వేలాదిమంది భక్తుల మధ్యలో రథోత్సవం జరుగుతుంది. ఈ రథోత్సవాన్ని చూడడానికి మండల ప్రజలే కాకుండా, కర్నూలు జిల్లా ప్రజలే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల నుండి చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవంను చూడడానికి వేలాది మంది భక్తులు పాల్గొంటారు. రథోత్సవం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎద్దుల పోటీలను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించారు. ఎద్దుల పోటీలలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు 40 వేల రూపాయలు,30 వేల రూపాయలు, 20వేల రూపాయలు,15వేల రూపాయలు తదితర బహుమతులను ప్రధానం చేస్తామని ఆలయ కమిటీ తెలిపింది. ఈ రథోత్సవ కార్యక్రమం ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## 6 నెలలో ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి
# తీసుకొని వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం

### ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు కల్పన
### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి వర్యులు టీజీ భరత్

**కర్నూలు/ పత్తికొండ బ్యూరో మార్చి 14 సూర్య న్యూస్ :** 6 నెలలో ఇంటిగ్రేటెడ్ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు అని రకాల చర్యలు







తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి వర్యులు టీజీ భరత్ తెలిపారు. శుక్రవారం పత్తికొండ మండలం, దూదేకొండ రెవెన్యూ గ్రామం, కోతిరాళ్ళ గ్రామ పంచాయతీ వద్ద రూ.11 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి వర్యులు భూమి పూజ నిర్వహించి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కర్నూలు ఎంపీ, పత్తికొండ ఎంఎల్ఏ గారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి కోరగా వెంటనే అందుకు సంబంధించిన పనులు చేయాలని ముఖ్యమంత్రి వర్యులు గారు ఆదేశించడం జరిగిందన్నారు.. ఆ మేరకు ఈ టొమాటో ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. ఈ ప్రాజెక్టు ఏర్పాటు కొరకు నిధులు పుష్కలంగా ఉన్నాయని.. ఈ ప్రాజెక్టు ఏర్పాటు 6 నెలలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ, కాంట్రాక్టర్ లను ఆదేశించారు.. యూనిట్ స్థాపన త్వరగా ఐపోతే ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వర్యులు విచ్చేసే అవకాశాలు ఉన్నాయన్నారు.. ఈ ప్రాజెక్టు స్థాపనకు 11 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 32 మందికి ప్రత్యక్ష ఉపాధి, 100 మందికి పరోక్ష ఉపాధి కల్పన ఉంటుందన్నారు.. టొమాటో కెచప్, టొమాటో పేస్ట్, టొమాటో పికిల్ లాంటి ఉత్పత్తులు తయారు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏ రకమైన బాటిల్ లో అయినా కెచప్ ఒకటే రకంగా ఉంటుందని ఇక్కడ టొమాటో పంట పండించే రైతులతో మాట్లాడి ప్రత్యేకమైన జిన్ తో టొమాటో పంట పండిస్తే అదే రకమైన కెచప్ లాగా ఉండడంతో పాటు నాణ్యత కూడా ఉండడంతో సేల్ చేసుకునే దానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. టొమాటో పంటలు పండించే రైతులకి అటువంటి విషయాల గురించి వారిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. టొమాటో పల్ప్ చేసినట్లయితే రోజు 10 నుండి 15 మెట్రిక్ టన్నులు చేయవచ్చునన్నారు.. డీహైడ్రేషన్ కి ఐతే రోజు 5 మెట్రిక్ టన్నులు చేయవచ్చునన్నారు.. ఒకవేళ టొమాటో పంట లేని పక్షంలో మామిడి, బనానా, పప్పయ్య, జామ పండ్లను ప్రాసెస్ చేసుకోవచ్చునన్నారు.. జిల్లాలో పత్తికొండ మండలంలో టొమాటో పంట సాగు చాలా ఎక్కువగా ఉంటుందన్నారు.. ఈ యూనిట్ ఏర్పడిన తర్వాత టొమాటో లు రోడ్ల మీద పడేసే పరిస్థితి ఎక్కడ ఉండదన్నారు... ఈ యూనిట్ ద్వారా ఇన్కమ్ ఎక్కువ జెనరేట్ అవ్తే ప్రైవేట్ వారు కూడా చాలా మందికి యూనిట్ లు పెట్టేందుకు ముందుకు వస్తారన్నారు.. అదే విధంగా తుగ్గలి, దేవనకొండ, క్రిష్ణగిరి, ఆదోని, గొనేగండ్ల, ఆస్పరి, ఆలూరు ప్రాంతాల వారికి ఈ యూనిట్ చాలా ఉపయోగపడే అవకాశం ఉంటుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కి సంబంధించి కేంద్ర, రాష్ట్రంలో చాలా మేరకు రాయితీలు ఉన్నాయన్నారు.. ఫుడ్ ప్రాసెసింగ్ అంశం పై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సమీక్ష నిర్వహించిన సమయంలో ఈ 5 ఏళ్లలో 30 వేల కోట్ల పెట్టుబడులు పరిశ్రమల నుండి రావాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అందుకు అనుగుణంగా పని చేస్తున్నామన్నారు.. దుబాయి కి వెళ్ళిన సమయంలో ఫుడ్ ప్రాసెసింగ్ కి సంబంధించి చాలా మంది పారిశ్రామిక



వేత్తలను కలవడం జరిగిందన్నారు.. వారిని కూడా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టాలని రిక్వెస్ట్ చేయడం జరిగిందన్నారు.. ఫుడ్ ప్రాసెసింగ్ కి సంబంధించిన వాటిలో ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువ స్థాయిలో వచ్చే అవకాశం ఉందన్నారు.. 2014 నుండి 2019 సమయంలో నారా చంద్రబాబు నాయుడు గారు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు... ఆ ఇండస్ట్రియల్ ప్లాంట్ లో స్టీల్ ప్లాంట్ కూడా వచ్చే నెల 19 వ తేది ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. వలసలు నివారించి పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ లో చాలా మేరకు పెద్ద ఎత్తున్న పరిశ్రమలు రానునయన్నారు.. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్ కూడా అవసరమన్నారు...భారతదేశంలో ఏ రాష్ట్రం లోనూ ఇవ్వని విధంగా పెన్షన్ మొత్తాన్ని మన రాష్ట్రంలో ఇస్తున్నామన్నారు... వైజాగ్ లో కూడా ఎన్నో దిగ్గజ ఐటి కంపెనీ లు రానున్నాయన్నాని మంత్రి పేర్కొన్నారు.

**కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ :** పింఛన్ల పంపిణీ నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పత్తికొండకు వచ్చిన సందర్భంగా మన ప్రాంతానికి టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరామని, ఆ మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ. 11 కోట్ల రూపాయలతో టమోటా ప్రాసెస్ యూనిట్ కు శంకుస్థాపన జరిగిందన్నారు. ఇదే విధంగా ఓర్వకల్లు మండలంలో కూడా ఉల్లి ప్రాసెసింగ్ యూనిట్ కూడా ఏర్పాటు చేయాలని మంత్రివర్యులు మరియు జిల్లా కలెక్టర్ ని పార్లమెంటు సభ్యులు కోరారు. ఈ కూటమి ప్రభుత్వంలోనే కర్నూలు నుండి బళ్లారికి హైవే రోడ్డు నిర్మాణం కొరకు కేంద్ర మంత్రి ఖడ్గే ని కోరడం జరిగిందన్నారు. సాధ్యమైనంత వరకు ఈ ప్రభుత్వ హయాంలోనే రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీ అన్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలోని వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు ల పై అసెంబ్లీలో చర్చించడం జరిగిందన్నారు. ఇరిగేషన్ పరంగా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామనాయుడు, పారిశ్రామిక పరంగా జిల్లాలో టీజీ భరత్ మంత్రివర్యులు ఉన్నారు కావున ఈ ఐదు సంవత్సరాల్లో ఇరిగేషన్ పరంగా మరియు పారిశ్రామికంగా కర్నూలు అభివృద్ధి చెందుతుందని పార్లమెంట్ సభ్యులు తెలియజేశారు.

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ :** టమాటో పండించే రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఈ టొమాటో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు ను 11 కోట్ల రూపాయలతో తీసుకొని రావడం జరిగిందన్నారు... రాష్ట్రంలో టమోటో పంట లక్ష 20 వేల ఎకరాలలో పంట సాగు చేస్తే 7 వేల 900 హెక్టార్ల పంట మన జిల్లాలో సాగు అవుతుందని అందులో కూడా 30 నుండి 40 శాతం పంట సాగు పత్తికొండ లో అవుతుందన్నారు.. రేట్ ఉన్నపుడు మార్కెట్ లో అమ్ముకున్నప్పటికీ, మిగతా రోజులలో వాటిని ప్రాసెసింగ్ చేసి వివిధ రకాల ఫార్మాట్ లకు మార్చి వాటిని మార్కెటింగ్ చేసేందుకు వీలుగా ఈ యూనిట్ ను ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు. వీటి ద్వారా రైతులకు ఉపయోగపడుతుందన్నారు. వీటి ద్వారా ప్రత్యక్షంగా 32 మంది పరోక్షంగా 100 మంది కి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు... ఏ విధమైన ప్రొడక్ట్స్ ద్వారా లాభాలు వస్తాయనే అంశం మీద కూడా రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.. టొమాటో నే కాకుండా వీటితో పాటు బొప్పాయి, అరటి, జమ లాంటి పండ్లను కూడా ప్రాసెసింగ్ చేసుకోవచ్చునన్నారు... జిల్లాలో అనేక రకాల యూనిట్ లను తీసుకొని రావాలని కలెక్టర్ మంత్రిని కోరారు.

**పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యాంబాబు మాట్లాడుతూ :** పత్తికొండ నియోజకవర్గంలో రైతులు ఎక్కువగా టమోటా పంటను సాగు చేస్తూ ఉంటారు, ఒక్కొక్కసారి టమోటా కు గిట్టుబాటు ధర కూడా లేకుండా రేటు పూర్తిగా పడిపోవడం చేత రైతు చాలా నష్టపోతున్నారు, ఇది దృష్టిలో పెట్టుకొని మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు పత్తికొండ నియోజకవర్గంలోని దూదేయకొండ రెవెన్యూ గ్రామ పరిధిలో 11 కోట్ల రూపాయలతో ఈ యూనిట్ నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా ఈ యూనిట్ను 6 లేక 7 నెలలు పూర్తి చేస్తామని మంత్రి తెలియజేయడం చాలా సంతోషమన్నారు. ఈ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ లో టమోటోలు మాత్రమే కాకుండా, వివిధ రకాల పండ్లను కూడా ప్రాసెసింగ్ చేయవచ్చునని అన్నారు, ఈ ప్రాంత రైతులు నాణ్యత కలిగిన టమోటాలను పండించాలన్నారు, ఈ ప్రాంత రైతులకు ఏ పంటను పండిస్తే ఈ యూనిట్ కు పనికి వస్తుందో దాని పైప్రభుత్వం రైతులకు శిక్షణ కూడా శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత రైతులందరూ వ్యవసాయపరంగా బాగుపడాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో పందికోన కుడి కాలువ ద్వారా దేవనకొండ మండలంలో మంచి పంటలు పండిస్తున్నారు. ఎడమ కాలువ నుండి కూడ నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ డా.గెద్దం శేఖర్ బాబు మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ లలో ఎక్కువ గ్రాంట్ మొత్తంతో 11 కోట్ల రూపాయలతో ఈ జిల్లాలో టొమాటో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్ ఉందన్నారు.. ప్రాజెక్టు కి సంబంధించిన నిర్మాణం కూడా 6 నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, తుగ్గలి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరైన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు
# చమర్తి జగన్ మోహన్ రాజు

**రైల్వే కోడూరు మార్చి 14 సూర్య న్యూస్:** రాజంపేట మండలం,తాళ్లపాక శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల నందు అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వారి






సహాయంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ శ్రీ కొండూరు శరత్ కుమార్ రాజు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు గారు మాట్లాడుతూ అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వారి ద్వారా రాజంపేట ప్రాంతంలోని నాలుగు గ్రామాలను దత్తత తీసుకొని వాటిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా శరత్ కుమార్ రాజుగారు వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి అందరిని ఆరోగ్యం పై దృష్టి మళ్లిస్తున్నారని అందుకు ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అంతకుముందు చమర్తి జగన్ మోహన్ రాజు తో కలిసి కొండూరు శరత్ కుమార్ రాజు అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ వారిని కెవివి సత్యనారాయణ రాజు గారిని రవిరాజు లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,ముఖ్య నాయకులు, డాక్టర్లు, అడ్వకేట్, నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### వైయస్సార్సీపి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన
# కడప ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల మార్చి 14సూర్య న్యూస్ :** పట్టణం లో భాకరాపురంలోని వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమ తమ సమస్యలను ఆయనకు వివరించారు. వారి సమస్యలను సానుకూలంగా విన్న ఎంపీ అక్కడి కక్కడే అధికారులతో మాట్లాడి



సమస్యలను పరిష్కరించా ల్సిందిగా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతూ ఉండాలని తెలిపారు. ప్రతి వైయస్సార్సీపి నాయకునికి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దని అన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## విక్టరీ హైస్కూల్లో సరస్వతి పూజ కార్యక్రమం

**రైల్వే కోడూరు మార్చి 14 సూర్య న్యూస్:** హెూలీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించిన సందర్భంగా విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ విక్టరీ





రామకృష్ణారెడ్డి అస్పాండెంట్ నరసింహారెడ్డి సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా విక్టరీ నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సత్ఫలితాలు సాధించినందుకు సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు కార్యక్రమంలో జూనియర్స్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా ఇండియా నిపుణులు ఎం బాబు, అదును కోట నరసింహస్వామి, కృష్ణారెడ్డి, మనోహరాచారి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుని బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు ఉద్యమాల నేత ఆవుల వెంకటేశ్వర్లు..


**నెల్లూరు మార్చి 14 సూర్య న్యూస్** దాదాపు రెండున్నర దశాబ్దాలుగా పాత్రికేయుడుగా ఉంటూ పలు సంచలనాత్మక కథనాలను అందించిన ఆవుల వెంకటేశ్వర్లు అలియాస్




బాబు మృతి జర్నలిజంకు తీరని లోటని సీనియర్ పాత్రికేయులు జయప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బాబు ఆకస్మిక మృతి పై విచారం వ్యక్తం చేస్తూ జర్నలిస్టు క్లబ్ లో ఆయన చిత్రపటం వద్ద శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. తొలిగా ఉదయగిరిలో ఆంధ్రభూమిలో వృత్తిని ప్రారంభించిన బాబు రెండు దశాబ్దాల క్రితం కావలి చేరుకుని వృత్తిని కొనసాగించారని,జర్నలిజం ఎన్ని దారులు పట్టినా ఆయన నిబద్ధతగా తన పాత్ర తాను నిర్వహించారని ప్రతాప్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా పాత్రికేయుల సమస్యల పట్ల జర్నలిజం మనుగడపట్ల బాబు తనవంతు కృషి నిర్వహించారని తెలిపారు. ఐదు సంవత్సరాల క్రితం చారిత్రాత్మక ఘట్టంగా ఆవిర్భవించిన జర్నలిస్టు క్లబ్ ఏర్పాటు లో బాబు కీలక పాత్ర వహించారని క్లబ్ ఏర్పడినప్పటి నుంచి క్లబ్బు సంక్షేమానికి అంకితభావంతో కృషి చేశారని జయ ప్రతాప్ రెడ్డి నివాళులర్పించారు. గత ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టిన ఫ్రీ లాన్సర్ అక్రిడేషన్లను కావలి నుండి తొలిగా పొందిన వ్యక్తి కూడా ఆవుల వెంకటేశ్వర్లు అని ఆయన మృతి జర్నలిజానికి తీరనిలోటుగా పేర్కొంటూ వారి కుటుంబానికి క్లబ్ తరఫున సంతాపం వ్యక్తం చేశారు.

## పాఠశాలలకు వాటర్ క్యాన్లు పంపిణీ

**హిందూపురం మార్చి 14 సూర్య న్యూస్** రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బే విన హళ్లి ఆనంద్ కుమార్ ఎంతో దృఢ సంకల్పంతో హిందూపురం ప్రాంతంలోని ప్రభుత్వ జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలకు200 వాటర్ క్యాన్లు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా హిందూపూర్ రూరల్ పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మంచి శుద్ధి నీరు అందించాలన్న లక్ష్యంతో ముందస్తుగా ఫిల్టర్ వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ కమిషనర్ సంగం శ్రీనివాసులు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వాటర్ క్యాన్లు అందించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ కు ఉపాధ్యాయుల కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనకు ఘనంగా సన్మానం చేశారు.

## జోన్8లో ఆగని అక్రమ నిర్మాణాలు..!

**బిఆర్టిసి రోడ్డు వైనింగ్ ఆక్రమణ రాత్రికి రాత్రే నిర్మాణం పూర్తి..?**


**పెందుర్తి/విశాఖపట్నం మార్చి14 సూర్య న్యూస్:** జీవీఎంసీ జోన్8 సచివాలయం సంఖ్య 497 సుజాతనగర్ మెయిన్ రోడ్డులో నిబంధనకు విరుద్ధంగా బిఆర్టిసి రోడ్డు వైనింగ్ 25



అడుగులు క్రమించి నిర్మాణం జరుగుతుంది ఈ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతి ఇచ్చి ఉన్నారు ఈ రెండు నెలలోనే జోన్8 టౌన్ ప్లానింగ్ లో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరిగి ఉన్నాయి. ఈ నిర్మాణాలపై ఏసీపి టీపీఓ టిపిబిఓకి ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన ప్రయోజనం ప్రయోజనం లేదు, వీరే బాహాటంగా నిర్మాణాలపై మేం చర్యలు తీసుకోలేమని చేతులు దులుపుకొని కూర్చుంటున్నారు, వీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది అక్కడ నిర్మాణాలకి టౌన్ ప్లానింగ్ అధికారులు కొమ్ము కాయటం జోన్ చర్చనీయాంశంగా మారింది దీని కారణం ఉన్నత స్థాయి అధికారులు నిఘా వర్గాలు ఏసీబీ ఇంటెలిజెన్స్ వ్యవస్థలో జోన్8 దృష్టి పెట్టకపోవడమేనని స్థానికరంటున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి అక్రమ నిర్మాణపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ వివేకానంద యోగ కేంద్రం నందు వైదిక హెూమము

**హిందూపురం మార్చి 14సూర్య న్యూస్** స్థానిక వివేకానంద యోగ కేంద్రం లో గురువారం పౌర్ణమి, హెూలీ పండగ సందర్భంగా యోగసాధకులు వైదిక హెూమము



నిర్వహించారు. ఈ సందర్భంగా హెూమ నిర్వాహకులు మాట్లాడుతూ హెూమా చేయడం వల్ల పంచభూతాలు శుద్ధి చేయబడి పంచభూతాలతో నిర్మితమైన శరీరాలకు ఆయుష్షు ఆరోగ్యము సమకూర్చునని, సకాలములో వర్షాలు వచ్చునని, కావున ప్రతి ఇంటియందు హెూమ నిర్వహించవలసిందిగా తెలియజేసినారు. హెూమ నేర్చుకొనువారికి ఉచితంగా హెూమా నేర్పిస్తామని తెలియజేశారు. అనంతరం ప్రసాద వినిమయం గావించారు.ఈ కార్యక్రమము లో హెూమా వెంకటేష్ బదరి నారాయణ, కరే రమేష్, దేవాంగం శంకరప్ప వెంకటేష్ బాబు,రాజశేఖర్, హెూమ సాధకులు, యోగ సాధకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం

**భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం**

**యాడికి మార్చి 14 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉదయం 7 గంటలకు స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొనడం జరిగింది. కళ్యాణం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భాస్కర్ రెడ్డి , ఆదిత్య పవన్ 100 కేజీల లడ్డు, స్వామి వారి ఫోటోలు వెయ్యి మందికి ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం విచ్చేసిన భక్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణం అనంతరం స్వామివారిని భారీ పూలదండలు తో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉంచి యాడికి పురవీధులలో ఊరేగించారు. పలువురు దాతలు, స్వచ్ఛంద సంస్థలు రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు, గ్రామ ప్రజలకు ఉచితంగా మజ్జిగ, పానకం, చల్లటి మంచినీళ్లు అందించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యాడికి పోలీస్ వారు గట్టి బందోబస్తు నిర్వహించారు.





## నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల మార్చి 14 సూర్య న్యూస్ :** పట్టణం లో పద్మావతినగర్ నందు నూతనంగా నిర్మించిన నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పెటల్ ను మాజీ ఎమ్మెల్యే శిల్పార విచంద్రకిషోర్రె



రెడ్డి మరియు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నెరవాటి కుటుంబ సభ్యులకు, ప్రత్యేకంగా ప్రముఖ పారిశ్రామికవేత్త నెరవాటి సత్యనారాయణ, డా.నెరవాటి వినోద్ కుమార్, డా. నెరవాటి అరుణకుమారి, డా. సుమన్,డా. ఫాతిమాలకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పెటల్ నందు అందుబాటులో ఉన్న వైద్య సేవలను నంద్యాల జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి మరియు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా ప్రజలకు అందుబాటులో నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ నందు నూతనంగా 100 పడకల సామర్థ్యం ఉన్న మల్టీ స్పెషాలిటీ హాస్పెటల్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈఎన్టీ, ఇన్ఫర్టిలిటీ, గైనిక్, ఆర్థో తదితర స్పెషలైజేషన్ కలిగిన వైద్య సేవలను అందించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చే సుకోవాలని కోరారు. మెట్రోనగరాలకు వెళ్ళ వలసిన అవసరంలే కుండా నంద్యాలలో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లికి పౌర్ణమి పూజలు



**యాడికి మార్చి 14 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లికి పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సూర్యోదయ పూర్వం నాలుగు గంటలకే సుప్రభాత సేవ, పంచామృత అభిషేకము, కుంకుమార్చన పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని రంగురంగుల పూల మాలికలతో ప్రత్యేక అలంకరణ చేయడం జరిగింది. పూజల అనంతరం యాడికి పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 500 మంది మహిళలకు పసుపు, కుంకుమ, గాజులు , ప్రసాదము పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## నాటుసారా నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

**రాయదుర్గం మార్చి 14 సూర్య న్యూస్:** నవోదయం 2.0 రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన నాటు సారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం మండలంలో నాటు సారా



ప్రభావిత ప్రాంతమైన కేన్చాన్పల్లి గ్రామాన్ని సందర్శించి నాటు సారా వల్ల కలిగే దుష్ఫలితాలు మరియు సారా తయారీ రవాణాలో పాల్గొంటే చట్టం చే విధించబడే శిక్షల గురించి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గారు వివరించడం అయినది. నాటు సారాను నిర్మూలించడంలో గ్రామస్తులందరూ ప్రభుత్వానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది పై కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై పవన్ , సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, అంగన్వాడి ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితురాలకు... కామన్ మేన్ సేవాదళ్ ఆర్థిక సాయం

**కొత్తపేట మార్చి 14 సూర్య న్యూస్ :** ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తాన్ని సహాయంగా అందజేయడంలో సేవాదళ్ సభ్యులంతా కలిసి ఆర్థికసహాయం అందజేశారు. కొత్తపేట




మండలం, వానపల్లి గాంధీనగర్ గ్రామానికి చెందిన తాడి మంగాదేవి అనే మహిళ కొద్దిరోజుల క్రితం వంట చేస్తుండగా ఆకస్మాత్తుగా పిట్స్ రావడంతో ప్రక్కనే ఉన్న కట్టెల పొయ్యి మీద పడింది. ఈ ఘటనలో ఆమె శరీరం సుమారు 70% వరకు కాలిపోయి తీవ్రంగా గాయపడింది.ఆమె కుటుంబం ఆర్థికంగా నిరుపేద కావడంతో వైద్య ఖర్చులు భరించడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని ఆ గ్రామంలోని యువకులు కామన్ మేన్ సేవాదళ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సేవాదళ్ సభ్యులు, మంగాదేవికి మెరుగైన చికిత్స అందించేందుకు ఆమె కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బొక్కా ప్రసాద్,వక్కపట్ల చంద్రశేఖర్, గునపాటి రమేష్, ముషిణి వెంకట రమణ,కముజు శ్రీనివాస్, దాకారపు నాగేంద్ర,ఇసినేపల్లి దుర్గా ప్రసాద్,అంబటి సాగర్,బొక్కా పల్లంశెట్టి,కముజు వరప్రసాద్, గౌతమ్,సత్తిపండు, మల్లిపూడి బాబీ, కొనాల కార్తీక్, కొల్లాటి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవంలో అపశృతి

**సాంకేతిక కారణాల వల్ల కదలని రథం**

**నెల్లూరు మార్చి 14 సూర్య న్యూస్** కావలి నియోజకవర్గం కొండ బిట్రగుంట ప్రాంతంలో వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా శుక్రవారం స్వామివారికి ఉదయం కళ్యాణం



నిర్వహించిన అనంతరం సాయంత్రం రథోత్సవ కార్యక్రమం చేపడతారు. అయితే ఈ రథోత్సవ కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. తొలుత సామి అమ్మవార్లు రథంలో ఆసీనులు కాగా ప్రసన్నుడు భక్తులకు దర్శనమించేందుకు రథంపై కొలువు తీరారు. అయితే మొదట రథం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం రథాన్ని చెప్పులు వేసి బయటకు లాగారు రథం పది అడుగులు ముందుకు కదిలిన వెంటనే చక్రంలోని బేరింగ్ ఊడి బయటకి రావడంతో రథం అక్కడికక్కడే నిలిచిపోయింది .ఈ రథోత్సవ కార్యక్రమంలో ఎటువంటి ప్రాణహాని చోటు చేసుకోలేదు. అయితే రథాన్ని తిరిగి ప్రారంభించేందుకు సాంకేతిక కారణా ల వల్ల ఆగిన రథాన్ని పున ప్రారంభించేందుకు ఆలయ సభ్యులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నా రు. అయితే ఈ ఏడాది రథం కార్యక్రమం ఉండకపోవచ్చు అని పలువురు భావించారు. రాత్రి 7 గంటల 10 నిమిషాల వరకు కూడా రథం కదలలేదు బ్రహ్మోత్సవాలు నెల ముందే రథం ను ట్రయిల్ రన్ వేయాల్సి ఉండగా ఆలయ కమిటీ సభ్యులు ఈ ట్రైల్ రన్ నిర్వహించ కపోవడం మరియు రథం పై ప్రత్యేక దృష్టి సాధించకపోవడం పట్ల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గడిచిన బ్రహ్మోత్సవాలలో ఇదే రథం నేలకు ఒరిగిన సంగతి మరువక ముందే ఈ ఏడాది ఇలా కావడంపై భక్తుల్లో కొంత ఆవేదన వ్యక్తం అవుతుంది.


# కృతజ్ఞత లేకుండా మాట్లాడటం సరికాదు..

**వైఎస్సార్‌సీపీలో స్థాయికి మించి పదవి పొందిన వైనం**

**మా పార్టీని, నాయకుడిని విమర్శించే స్థాయి నీకు ఉందా?...ఇంకొకసారి విమర్శలు చేస్తే సహించేది లేదు**

**విలేకర్ల సమావేశంలో కనుమూరి రవిచంద్రారెడ్డిని హెచ్చరించిన కార్పోరేటర్ బొబ్బల శ్రీనివాసయాదవ్**

**నెల్లూరు మార్చి 14 సూర్య న్యూస్** వైఎస్సార్‌సీపీలో సముచిత స్థానం పొందిన కనుమూరి రవిచంద్రారెడ్డి ప్రస్తుతం పార్టీ అధికారంలో లేకపోయేసరికి కృతజ్ఞత లేకుండా ఆయన మాట్లాడటం సరికాదని నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ 37వడివిజన్ కార్పోరేటర్ బొబ్బలశ్రీనివాసయాదవ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నెల్లూరుజిల్లాకు చెందిన కనుమూరి రవిచంద్రారెడ్డి వైఎస్సార్‌సీపీలో నేషనల్ స్పోక్స్‌పర్సన్‌గా నియమితులై ఆతరువాత ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్‌కు ఛైర్మన్‌గా పదవితో క్యాబినేట్ హెూదా కల్పించడం జరిగిందన్నారు. పార్టీలో ఇంతటి గౌరవం ఇస్తే నేడు వైఎస్సార్‌సీపీ అధికారంలో లేదని ఆయన బీజేపీలో చేరారని చెప్పారు. పార్టీ మారడం తప్పుకాదని అయితే వైఎస్సార్‌సీపీలో రవిచంద్రారెడ్డికి ఇచ్చిన గౌరవం, ఆయనకు కల్పించిన సముచిత స్థానం మరచి కృతజ్ఞత లేకుండా వైఎస్సార్‌సీపీని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురించి విమర్శించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వాస్తవంగా రవిచంద్రారెడ్డి గూడూరు నివాసి అని అయనకు




అక్కడ కనీసం పట్టుమని పది మంది కూడా లేరని కేవలం అతనికి ఉండేది కుటుంబ సభ్యులేనన్నారు. అంతేకాకుండా స్థానిక కౌన్సిలర్‌గా గెలవలేని పరిస్థితి రవిచంద్రారెడ్డిదని అటువంటి వ్యక్తి తన స్థాయిని మరిచి మాట్లాడటం సరికాదన్నారు. పార్టీని, మా నాయకుడిని విమర్శించే అర్హత నీకు ఉందా రవిచంద్రారెడ్డి అని ప్రశ్నించారు. తన 40ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఆయా పార్టీలకు సంబంధించి నాయకులందరూ దాదాపుగా తెలుసని అలాంటింది కనుమూరి రవిచంద్రారెడ్డి ఎవ్వరికి పెద్దగా తెలియకపోయినప్పటికి ఆయ నకు క్యాబినేట్ హెూదా కలిగిన పదవిని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించి గౌరవించారన్నారు. చేసిన మేలును మరిచి వైఎస్సార్‌సీపీని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని రవిచంద్రారెడ్డిని హెచ్చరించారు.. నీవు మాట్లాడే ప్రతి మాటకు మేము కౌంటర్ ఇస్తామన్నారు. ఇంకొక సారి మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని లేని పక్షంలో సరైన సమాధానం చెప్పేందుకు ఎప్పుడూ మేము సిద్ధంగా ఉంటామన్నారు.

సూర్య
శనివారం 15 మార్చి, 2025

# ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

**మహానంది మార్చి 14 సూర్య న్యూస్ :** పోరాటంగా ప్రారంభమై ప్రజ్వలలా ప్రకాశిస్తూ ప్రభంజనంలా పరిభ్రమిస్తున్న జనసేన పార్టీ అని జనసేన పార్టీ నాయకులు చక్రపాణి




అన్నారు.వసంతకాలం మహోన్న త ఆశయ సాధన కోసంనిజాయతీ నీడలో నాయకుడి పవన్ కళ్యాణ్ అని అన్నారు మహానంది మండల కేంద్రమైన తిమ్మాపురం నందు జనసేన పార్టీ 14 వ ఆవిర్భావ దినోత్సవం జనసేన పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జనసేన నాయ కులు చక్రపాణి, మహేష్, పిన్నా కృష్ణమూర్తి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం జనసేన వీర మహిళలు ఉమ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహానంది మండల తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు, మిద్దె శివ, రాముడు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఒంటిపూట బడులు

**ఎండల తీవ్రత నేపథ్యంలో ఒంటిపూట బడులు మొదలుకానున్నాయి.**

**నంద్యాల మార్చి 14 సూర్య న్యూస్ :** ఎండల తీవ్రత నేపథ్యంలో శనివారము నుంచి ఒంటిపూట బడులు మొదలుకానున్నాయి. జిల్లా లో పాఠశాలలను ఒక్కపూట మాత్రమే



నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ డిఇఓ జనార్ధన్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ స్కూళ్లు అన్ని ఈ ఆదేశాలను చివరి పనిదినం వరకు పాటించాలని సూచించారు. యం ఈ ఓ లు ఇందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బడులు ఉదయం ఎనిమిదింటికి ప్రారంభమై, మధ్యాహ్నం 12:30 గంటల వరకు కొనసాగుతాయి. విద్యార్థులకు 12:30 గంటల సమయంలో మధ్యాహ్న భోజనం పెట్టాలని ఆదేశాలిచ్చారు. టెన్త్ వార్షిక పరీక్షలు ఉన్న సెంటర్ వాళ్ళు మధ్యాహ్నం 1:15 నుంచి సాయంత్రం 5 వరకు బడి ఉంటుందని తెలిపారు.

## లీకుల సరిచేత పేరుతో పట్టణంలో

# భారీ గుంతలు...!

**లీకుల సరిచేయడం అంటే ప్రజలకు ఇబ్బందులు కలగజేయడమా ..?**

**రోడ్డు ఎగుడుదిగుడుతో చౌత్రాసెంటర్‌లో పడిపోయిన ఆంజనేయస్వామి విగ్రహం**

**ప్రమాదాలకు కారణమౌతున్న రోడ్లు**

**చిలకలూరిపేట మార్చి 14సూర్య న్యూస్** మున్సిపల్ సిబ్బంది అంతులేని నిర్లక్ష్యం ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో లీకుల పేరుతో



తీస్తున్న గోతులు, సరిచేసిన వెంటనే వాటిని సక్రమంగా పూడ్చకపోవడంతో ప్రమాదాలకు తావిస్తుంది. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పడిన లీకులను సరిచేయ డానికి మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ కొంతమందికి పనులు అప్పగించారు. ఇంతవరకు బాగానే ఉంది. ఈ విషయాన్ని అందరూ హర్షిస్తారు కూడా. కాని లీకుల పేరుతో రోడ్లను ధ్వంసం చేయడం, వాటిని తిరిగి సరైన రీతిలో పూడ్చకపోవడం, రద్దీగా ఉండే రోడ్లను బ్లాక్ చేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించటం పరిపాటిగా మారింది.

**లీకుల సరిచేయడం అంటే ప్రజలకు ఇబ్బందులు కలగజేయడమా ..? ...** లీకుల సరిజేసే పేరుతో పట్టణంలోని చౌత్రాసెంటర్‌లో సిబ్బంది చేసిన నిర్వాకం ప్రమాదానికి హేతువుగా మారింది. ఇటీవల చౌత్రాసెంటర్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లే మార్గంలో లీకుల ను సిబ్బంది సరిచేశారు. రెండు రోజుల పాటు ట్రాఫిక్ ను నిలిపి వేసి మరీ పనులు పూర్తి చేశారు. అనంతరం లీకుల కోసం తీసిన గుంతను సరైన రీతిలో పూడ్చలేదు. ఇందుకోసం తవ్విన రోడ్డును కేవలం గ్రావెల్ పౌడర్ చల్లి వదిలివేశారు.పట్టణంలోని అత్యంత రద్దీ మార్గంలో ఈ విధంగా రోడ్డుపై గ్రావెల్ వేస్తు చల్లి వదిలివేయడంతో అది ఎగుడు,దిగుడుగా తయారై వాహనదారులకు ఇక్కట్లకు కారణమైంది. గురువారం రాత్రి ఇదే మార్గంపై ట్రాక్టర్ల ప్రతిష్ట కోసం ఊరేగింపుగా తీసుకు వెళ్తున్న 12 అడుగుల రాతి ఆంజనేయ స్వామి విగ్రహం కిందపడిపోయింది. అదృష్టవశాత్తు అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అంత బరువైన విగ్రహం ఎవరిపైనా పడి ఉంటే ప్రాణపాయ పరిస్థితులు తలెత్తేవి. ప్రతి రోజూ ఎగుడుదిగుడుగా మారిన ఈ రోడ్డుపై ప్రయాణం కూడా నరక ప్రాయంగా మారింది. గతంలోనూ నూతంగా పైపులైన్లు వేసే క్రమంలోనూ రోడ్లను పగలగొట్టి, పూడి వేశారు. దీంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో గోతులు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదే విషయంపై కౌన్సిల్ సమావేశాల్లో కౌన్సిలర్లు పలుమార్లు గళమెత్తడంతో కొన్ని చోట్ల మరమత్తులు నిర్వహించారుఅప్పట్లో నూతన పైపులైన్ల కోసం తీసిన గోతుల్లో పడి పలువురు గాయాలపలయ్యారు.

**ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పే అధికారి ఎవరు.. ?...** ఒక పనిని చేస్తున్నప్పుడు ఆ పని వల్ల ప్రయోజనం ఎంత ఉందో, నష్టం ఎంత ఉందో అన్న విషయాన్ని అధికారులు బేరిజు వేసుకోవాలి. పై విషయాన్ని గమనిస్తే లీకుల సరిచేయడం, కొత్త పైపులను ఏర్పాటు చేయడం ప్రజలకు ఉపయోకరమైనవే. అయితే ఈ పనులు మరోవైపు ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తే ఇందుకు బాధ్యులేవరూ. ? ఈ పనులపై అధికారుల పర్యవేక్షణ ఎందుకు కొరవడింది. ప్రజల ఇబ్బందులను ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదన్నది ప్రజలను వేధిస్తున్న మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే అధికారి ఎవరు...?

**60 రోజుల్లో అన్ని గుంతలు మరమ్మతులు పూర్తి చేస్తాం..** దీనిపై మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబు ను వివరణ కోరగా పట్టణంలో 40% శాతం గుంటలు పుడ్చటం జరిగిందని. ఎమ్మెల్సీ కోడ్ నేపథ్యంలో మిగతా గుంటలకు టెండర్లు పిలవడం అల్యాసం మైందని త్వరలో వాటిని టెండర్ లు పిలిచి కాంట్రాక్టర్ లకు పనులు అప్ప చెప్పి 60 రోజులలో అన్ని గుంటలు పూడ్చడం జరుగుతుందని తెలిపారు, ముఖ్యంగా ఎక్కడైనా గానీ మంచినీరు సరఫరా అయ్యే ప్రధాన పైప్ లైన కు లీకులు ఏర్పడిన యెడల మరమ్మతులకు రెండు లేక మూడు రోజులు సమయం పడుతుంది గుంతలను వెంటనే డస్ట్ తో వెంటనే ఫిలింగ్ చేస్తున్నాము కానీ మరమ్మతులు చేసిన ప్రాంతంలో పూర్తి స్థాయి రోడ్డు మరమ్మతులు అనేది రెండు నెలలు సమయం పడుతుంది అని వారు తెలిపారు.

# అలరించిన కామన్న వేడుకలు

**ఆకట్టుకున్న ఏనుగు ,ఒంటే, మజ్జిగ బండి వేషాలంకరణ సన్నివేశాలు**

**హొళగుంద మార్చి 14 సూర్య న్యూస్:** మండల కేంద్రం హొళగుందలో శుక్రవారం రాత్రి కామన్న వేడుకలు వైభవంగా అందరినీ అలరించాయి. గ్రామంలోని విరక్త మఠం పరిసర ప్రాంతానికి చెందిన యువకులు, పెద్దల సహకారంతో ఈ వేడుకలను వారం క్రితం ప్రారంభించారు. హోలీ పున్నమిని పురస్కరించుకుని ప్రారంభించిన ఈ వేడుకల్లో తొమ్మిది రోజులపాటు అనేక రకాల హాస్య సన్నివేశాలను ప్రదర్శించి ప్రజలను కడుపుబ్బ నవ్వించారు. పాత కాలపు సాంప్రదాయాలు కాల రాసుకుపోతున్న ఈ తరుణంలో యువకులు కుట్టిదరే కుట్టమ్మ, ఇల్లిబా సంగయ్య, కూతురి కాన్పుకష్టాలు, సన్యాసులు, వరుడి అన్వేషణ, శోభనం,



కామన్న భార్యల కష్టాలు, కామన దహనం ఇలా పలు హాస్య సన్నివేశాలను ప్రదర్శించారు. వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి మజ్జిగ బండ్లు, ఏనుగు, ఒంటెల ఊరేగింపు నిర్వహించి కామన్న దహనాన్ని చేపట్టారు. నేడు మంగళవారం కామన్న శవ ఊరేగింపు, వద్దు వరుల ఊరేగింపు నిర్వహించి ఆనందంగా రంగులు చల్లుకుని హోలీ జరుపుకోనున్నారు. ఈ సాంప్రదాయాన్ని ప్రతి ఏటా చేసుకుంటూ వస్తున్నారు. ఈ కామన్న వేడుకల కోసం ఆలూరు సిఐ, రవిశంకర్ రెడ్డి, హోల్ హరి గుండా ఎస్సైలు బాల నరసింహులు పోలీసులు తదితరులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అధ్వర్యంలో

# స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్

**సింగిల్ యుజ ప్లాస్టిక్ పై ప్రత్యేక ప్రచార కార్యక్రమం : కమీషనర్ కేతన గార్గ్**

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 14సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర



స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని మార్చి 15 న చేపట్టనున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ కేతన గార్గ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేస్తారు.మార్చి 15 వ తేది ఉదయం 9.30 గంటలకి కంబాల చెరువు నుంచి పుష్కరఘాట్ వరకు ర్యాలీ స్వచ్ఛంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం 10 గంటలకి పుష్కర్ ఘాట్ వద్ద స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చెయడం జరుగుతుందని, తదుపరి స్వచ్ఛంధ్ర స్ఫూర్తి తో సంతకం ప్రచారం, పోస్టర్ ఆవిష్కరణ , స్టాల్స్ సందర్శన ఏర్పాటు చెయ్యనున్నట్లు తెలిపారు.మార్చి నెలలో చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర థీమ్ ను సింగిల్ యుజ్ ప్లాస్టిక్ పై చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం ప్రత్యేక బృందాలతో కూడి వాణిజ్య సంస్థలు మరియు వీధి వ్యాపారులకు పోస్టర్ పంపిణీ మరియు అవగాహన ప్రచారాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది,స్వచ్ఛంధ సంస్థలు పాల్గొనడం జరుగుతుందన్నారు.

## గిరిజనులతో కలిసి హోలీ వేడుకల్లో

# ఎమ్మెల్యే పరిటాల సునీత

**గంగంపల్లి తాండాలో సీసీ రోడ్ల పరిశీలన, వీధి లైట్ల ప్రారంభం**

**గిరిజన మహిళల సాంప్రదాయ దుస్తుల్లో కనిపించిన ఎమ్మెల్యే సునీత**

**హోలీ రోజు మాకు వెలుగులు వచ్చాయన్న గిరిజనులు**

**అనంతపురం మార్చి 14సూర్య న్యూస్** గిరిజనుల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ గంగంపల్లి తండాలో 50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆమె



పరిశీలించారు. ముందుగా హోలీ రోజున ఎమ్మెల్యే సునీత గ్రామానికి రావడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్లు పరిశీలించి.. పనులు నాణ్యతగా ఉండాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు. ఆ తర్వాత తండాలోని వీధుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ వీధి దీపాలను ప్రారంభించారు. హోలీ పండుగ కావడంతో గిరిజన మహిళలతో కలసి వారి సంప్రదాయ దుస్తులు ధరించి సంబరాల్లో పాల్గొన్నారు. హోలీ రోజు మా గ్రామానికి వెలుగులు వచ్చాయని ఈ సందర్భంగా గ్రామస్థులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక.. గిరిజన తాండాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు వివరించారు. గిరిజనులకు అన్ని విధాలుగా ప్రాధాన్యమిస్తున్నట్టు చెప్పారు. హోలీ రోజు ఇలా వారి సాంప్రదాయాలతో పండుగ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## కాతేరు డ్రెడ్జింగ్ బోట్ల ద్వారా ఇసుకను అక్రమ స్టాక్ చేయుట

# చట్ట విరుద్ధమైన చర్యలు

**బోట్స్ మెన్ సొసైటీలు అనాధికారకంగా ఇసుక నిల్వలు సీజ్ : డీ. ఫణి భూషణ్ రెడ్డి**

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 14సూర్య న్యూస్:** జల వనరుల శాఖ, ఏజీఎల్బి సెక్షన్, స్థానిక రెవెన్యూ మరియు జిల్లా స్థాయి ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారులు తూర్పుగోదావరి జిల్లా



రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో గల డిసిల్టేషన్ రీచు కోటిలింగాల ఇసుక ర్యాంపు 11.900 కిమీ "అఖండ గోదావరి లెఫ్ట్ బ్యాంకు" (ఏ జి ఎల్ బి) వద్ద ఇసుక అక్రమ కార్యకలాపాలు జరుగుచున్న తనిఖీ చేసి నూతన ఇసుక విధానం 2024 ప్రకారం జలవనరుల శాఖ అనుమతించిన బోట్స్ మెన్ సొసైటీలు కాకుండా , ఇతర బోట్స్ మెన్ సొసైటీలు అనాధికారకంగా ఇసుక నిల్వలు ఏర్పరిచినట్లు అధికారులు గుర్తించడం జరిగింది. జిల్లా మైన్స్ మరియు జుయాలజి సహాయ సంచాలకులు డీ. ఫణి భూషణ్ రెడ్డి ఒక సమావేశంలో తెలియ చేశారు. తనిఖీ సమయంలో కోటిలింగాల ఇసుక ర్యాంపుకు దక్షిణ దిశలో గోదావరికి అనుకుని నిల్వ చేయబడిన రెండు ఇసుక గుట్టలు గుర్తించి ఇసుక పరిమాణం లెక్కించగ 905 మెట్రిక్ టన్నులుగా ఉంది. ర్యాంపుకి ఉత్తర దిశలో నిల్వ చేయబడిన మూడు ఇసుక గుట్టలు గుర్తించి ఇసుక పరిమాణం లెక్కించగా 210 మెట్రిక్ టన్నులుగా ఉంది. మొత్తం వెరసి 1,115 మెట్రిక్ టన్నులు ఇసుక గుర్తించడమైనది.రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇసుక నిల్వ గల భూమి సర్వేనెం. 7/2 రాజమహేంద్రవరం అర్బన్ అని తెలియవచ్చినది. జల వనరుల శాఖ అనుమతులు లేకుండా బోట్ల ద్వారా ఇసుకను తెచ్చి స్టాక్ చేయుట చట్ట విరుద్ధమైన చర్య, కావున సదరు ఇసుక నిల్వలను అధికారులు స్వాధీన పరచుకుని తదుపరి చర్యల నిమిత్తం సంరక్షణ కొరకు గ్రామ రెవెన్యు అధికారి అప్పగించడమైనది.నూతన ఇసుక విధానం, 2024 ప్రకారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ, తూర్పుగోదావరి జిల్లా వారు నిబంధనలు ప్రకారం ఇసుక కార్యకలాపాలు చేసిన యెడల వారి పై చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు.

## 26న ముక్కంటి...

# హుండీ ఆదాయం లెక్కింపు

**శ్రీకాళహస్తి మార్చి 14సూర్య న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 7గంటల నుంచి లెక్కించనున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ఆదాయం లెక్కిస్తామన్నారు. ఆలయ ఉద్యోగులు అందరూ ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని ఆయన ఆదేశించారు.

# ఏపీలో క్రీడారంగానికి పూర్వ వైభవం

**శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**పులివెందుల మార్చి14 సూర్య న్యూస్: :** ఆంధ్రప్రదేశ్ లో క్రీడారంగానికి పూర్వవైభవం చేకూరుతుందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తుందని శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కడప జిల్లా, పులివెందుల పట్టణంలో కడప జిల్లా హాకీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 34వ సబ్ జూనియర్ బాయ్స్ %డ% గర్ల్స్ కబడ్డీ పోటీలను ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకూ అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇండోర్ స్టేడియంలు, అవుట్ డోర్ స్టేడియంల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి 90శాతం పనులు పూర్తి చేసిందన్నారు,కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం క్రీడారంగాన్ని ప్రోత్సహించకుండా నిర్వీర్యం చేసిందన్నారు. క్రీడాకారులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా వారిని నిరుత్సాహపరిచిందన్నారుఫలితంగా రాష్ట్రంలో క్రీడారంగం భ్రష్టు పట్టిపోయిందన్నారు.క్రీడారంగం బలోపేతానికి కూటమి ప్రభుత్వంఅధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత క్రీడారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ముఖ్యంగా విద్యాశాఖామంత్రి లోకేష్



స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4059 ఆట స్థలాలు లేని పాఠశాలలను గుర్తించి ఆట స్థలాల ఏర్పాటుకు జీవోలను తీసుకొచ్చారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ వంటి పట్టణాల్లో క్రీడారంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రుపొందించారన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని, వారికి కావాల్సిన సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తుందన్నారు. వారి కోసం ప్రత్యేకంగా స్పోర్ట్స్ పాలసీలను అమలు చేస్తుందన్నారు. అలాగే క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకు పీపీపీ విధానాన్ని కూడా అమలు చేస్తున్నామన్నారు. విద్యాసంస్థలలో ప్రతి 100 సీట్లలో 03 సీట్లు క్రీడాకారులకి కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. విజయంతో సంబంధం లేకుండా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆయన పేర్కొన్నారు.ముందుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి క్రీడా జట్లు పాల్గొని జెండాలు పట్టుకుని మార్చ్ ఫస్ట్ నిర్వహించారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి వచ్చిన టీములోని క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని ప్రోత్సహించి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారులు, సిబ్బంది మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.